

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 147 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 4 అక్టోబర్ 2025 | వెల : 4/-




## భారత్ అన్నింటినీ బలంగా ఎదుర్కొంటుంది

- ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యం
- హఠాత్తుగా వచ్చిపడే షాక్‌లను స్వీకరిస్తున్న భారత సామర్థ్యం బలంగా ఉంది
- 'భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తీవ్రమవుతున్నాయి
- ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీస్తున్నాయి.



## భారత్‌తో దౌత్య బంధమే కాదు

- సాంస్కృతిక బంధం కూడా ఉంది
- రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్
- భారత్ వెలుపల ఆ దేశానికి చెందిన సినిమాలను నిరంతరం ప్రసారాలు చేస్తున్న ఏకైక దేశం బహుశా రష్యానే
- రెండు దేశాల మధ్య రాజకీయ, దౌత్య సంబంధాలు మాత్రమే గాక, సాంస్కృతిక, మానవీయ బంధం కూడా బలంగా ఉంది

# ఒకే దెబ్బకు రెండు

## బీఆర్ఎస్ స్థానిక వ్యూహమిదే



- స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని తమను తెలంగాణలో ఎవరూ తుడిచిపెట్టడానికి ప్రయత్నించలేరన్న బలమైన సంకేతాలను ఇవ్వనుంది.
- ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలు పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి
- పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తు లేకుండా జరుగుతాయి
- అదే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు మాత్రం పార్టీ గుర్తుతోనే జరగనున్నాయి.
- పార్టీలో జరుగుతున్న పరిణామాలు కూడా ఫలితాలపై ప్రభావం చూపలేవన్నది జనానికి తెలియజేయాలని భావిస్తున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అంతా తానే అయి లోకల్ ఎన్నికలను ఎదుర్కొనాలని నిర్ణయించారు

**హైదరాబాద్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ తన సత్తాను చాటాలని యోచిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని తమను తెలంగాణలో ఎవరూ తుడిచిపెట్టడానికి ప్రయత్నించలేరన్న బలమైన సంకేతాలను ఇవ్వనుంది. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలు పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తు లేకుండా జరుగుతాయి. అదే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు మాత్రం పార్టీ గుర్తుతోనే జరగనున్నాయి. దీంతో పల్లె, పట్టణ ప్రాంతాల్లో పార్టీ పరపతి - మిగతా3లో

## పాకిస్థాన్ అణచివేత విధానమే ఈ అశాంతికి దారితీసింది



- పీవోకేలో పాక్ అరాచకం.. తొలిసారి స్పందించిన భారత్
- పీవోకేలో మానవహక్కుల ఉల్లంఘనపై దాయాదిని జవాబుదారీ చేయాలి"
- "పాక్ అణచివేత ధోరణితో పాటు ఆ ప్రాంతంలో వనరులను కొల్లగొట్టడమే ఈ అశాంతికి కారణమని మేం విశ్వసిస్తున్నాం"

# లిక్కర్ షాపులకు దసరా కిక్కు..



- రికార్డ్ స్థాయిలో మద్యం అమ్మకాలు
- సెప్టెంబర్ 30వ తేదీన రూ. 333 కోట్ల మద్యాన్ని మందుబాబులు కొనుగోలు
- దసరా పండుగ సందర్భంగా రాష్ట్రంలో రికార్డు స్థాయిలో అమ్మకాలు
- ఈ రెండు రోజుల్లో దాదాపు రూ.419 కోట్ల మద్యం అమ్మకాలు

**హైదరాబాద్**

తెలంగాణలో మద్యం అమ్మకాలు మరోసారి రికార్డు స్థాయికి చేరాయి. దసరా పండుగ సందర్భంగా రాష్ట్రంలో రికార్డు స్థాయిలో అమ్మకాలు జరిగాయి. ప్రధానంగా సెప్టెంబర్ 30, అక్టోబర్ ఒకటవ తేదీల్లో మద్యం కొనుగోళ్లు భారీగా పెరిగాయి. ఈ రెండు రోజుల్లో దాదాపు రూ.419 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. ఇందులో సెప్టెంబర్ 30వ తేదీన రూ. 333 కోట్ల మద్యాన్ని మందుబాబులు కొనుగోలు చేయగా, అక్టోబర్ 1వ తేదీన రూ. 86 కోట్ల మద్యం సేల్స్ జరిగాయి సాధారణ రోజులతో పోలిస్తే సెప్టెంబర్ 26 నుంచి మద్యం అమ్మకాలు రెట్టింపు అయ్యాయి అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా మద్యం అమ్మకాలతోపాటు మాంసం దుకాణాలు కూడా బంద్ కావడంతో మళ్లీ శుక్రవారం - మిగతా3లో



## త్వరలో ఆపరేషన్ సిందూర్ 2.0

- భారత ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది సంచలన వ్యాఖ్యలు
- ప్రపంచ మ్యాప్‌లో ఉండాలనుకుంటే ఉగ్రవాదాన్ని ఆపి తీరాల్సిందే
- లేదంటే చరిత్ర నుంచి తుడిచిపెట్టుకోవాల్సి వస్తుంది జాగ్రత్త
- ఆపరేషన్ సిందూర్ 1.0 సమయంలో న్యూఢిల్లీ చూపిన సహనం ఇకపై పునరావృతం కాదు
- ఈసారి భారత్ పూర్తిగా సిద్ధంగా ఉంది
- పాకిస్తాన్ ప్రపంచ పటంలో ఉండాలా వద్దా అనే విషయాన్ని ఆలోచించేలా చర్యలు తీసుకుంటాం"



## స్వగ్రామంలో దసరా వేడుకలు.. పాల్గొన్న సీఎం రేవంత్

- సొయంత్రం గ్రామంలోని దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.
- స్థానిక కట్టమైసమ్మ దేవాలయంలో ఆయన పూజలు చేశారు.

**నాగర్ కర్నూల్**

దసరా ఉత్సవాలను సీఎం రేవంత్ రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. నాగర్ కర్నూలు - మిగతా3లో

## జైన సమాజం గరిష్ఠ స్థాయిలో ఎదగడానికి ఈ జీటో కనెక్ట్ వేదిక

- విద్య, వ్యాపార రంగాల్లో జైన సమాజం పాత్ర
- జీటో కనెక్ట్-2025 ఎగ్జిబిషన్.. ప్రారంభించిన కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్
- ప్రకృతి వనరులు సంక్షోభంలో ఉన్న ఈ రోజుల్లో జైన తత్వం నియంత్రణ మార్గాన్ని చూపిస్తుంది
- ఆధ్యాత్మికత, వ్యాపార రంగం, విద్య, సంస్కృతి కలిసి జైన సమాజం గరిష్ఠ స్థాయిలో ఎదగడానికి ఈ జీటో కనెక్ట్ వేదిక
- ప్రపంచానికి ప్రేరణగా వాణిజ్యం, సాంస్కృతిక భావం, ఆధ్యాత్మికత, సమాజ సేవ లక్ష్యాలను కలిపి రూపొందించిన ఒక సమగ్ర ఈవెంట్



**హైదరాబాద్**

విద్య, వ్యాపార రంగాల్లో జైన సమాజం పాత్రను కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రశంసించారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జీటో) కనెక్ట్ 2025 ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్ మూడు రోజులపాటు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ.. ప్రకృతి వనరులు సంక్షోభంలో ఉన్న ఈ రోజుల్లో - మిగతా3లో



## మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి కడసారి నివాళులు

మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి సీఎం రేవంత్‌రెడ్డి నివాళి

**సూర్యాపేట/ హైదరాబాద్**

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారికి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పీఎస్ఆర్ సెంటర్ వద్ద పెద్ద సంఖ్యలో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కడసారి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారి సేవలు ప్రజల మనసుల్లో శాశ్వతంగా నిలిచిపోతాయని, ఆయన ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేసిన నిజమైన ప్రజానాయకుడని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఆయన ఓ - మిగతా3లో

# కరూర్ తొక్కిసలాట.. విజయ్ పార్టీకి మద్రాస్ హైకోర్టులో చుక్కెదురు

**ఇంటర్నెట్‌డెస్క్:** టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీ తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తు కోరుతూ విజయ్ పార్టీ వేసిన పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు తోసిపుచ్చింది. విజయ్ పిటిషన్‌కు సంబంధించి శుక్రవారం మదురై బెంచ్ విచారణ జరిపింది. ఈసందర్భంగా ధర్మాసనం విజయ్ పార్టీపై ఆగ్రహం వ్యక్తంచేసింది. కరూర్ ఘటనపై పోలీసుల దర్యాప్తు ఇంకా ప్రారంభదశలోనే ఉన్న విషయాన్ని గుర్తుచేసింది. ఈక్రమంలోనే సీబీఐ దర్యాప్తు కోరడం సరికాదని పేర్కొంది. ఈ సందర్భంగా కోర్టులను రాజకీయ వేదికలుగా మార్చవద్దని వ్యాఖ్యానించింది. సీబీఐ దర్యాప్తు కోరుతూ భాజపా న్యాయవాది జీఎస్ మణి దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా కొట్టివేసింది. ఇక, విచారణ సందర్భంగా రాజకీయ పార్టీలకు కోర్టు కీలక సూచనలు చేసింది. భవిష్యత్తులో నిర్వహించే బహిరంగ సభలు, సమావేశాల్లో తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలు, ఆంబులెన్స్ సేవలు, నిష్క్రమణ మార్గాలు వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని పేర్కొంది. ప్రజల ప్రాణాల రక్షణకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని వెల్లడించింది. ఈక్రమంలో ప్రామాణిక నిర్వహణ విధాన నిబంధనలు రూపొందించే వరకు హైవేలపై ఏ రాజకీయ పార్టీ సభలకు పోలీసులు అనుమతివ్వరని తమిళనాడు ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. మరోవైపు.. ముందస్తు బెయిల్ కోరుతూ టీవీకే నామక్కల్ జిల్లా కార్యదర్శి సతీష్‌కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ర్యాలీ సమయంలో జన సమూహాన్ని నియంత్రిం చడంలో పార్టీ ఎందుకు విఫలమైందని న్యాయమూర్తి ప్రశ్నించారు.



తొక్కిసలాట బాధితులకు అదనపు పరిహారం కోరుతూ మరో పిటిషన్ దాఖలైంది. దీనిపై స్పందన కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

**విజయ్‌పై డీఎంకే ఆరోపణలు..**

తొక్కిసలాటపై ఇటీవల విజయ్ తనను ఏదైనా చేయండి కానీ, ప్రజల జోలికి వెళ్లొద్దంటూ సీఎం స్టాలిన్ లక్ష్యంగా కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై అధికార డీఎంకే పార్టీ గట్టిగా స్పందించింది. సినిమాల్లో మాదిరిగానే నిజ జీవితంలో కూడా విజయ్ నటన విఫలమైందంటూ పార్టీకి చెందిన వార్తా పత్రిక తన సంపాదకీయంలో విమర్శలు చేసింది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఇప్పటికే పరిహారం చెల్లించిందని, కానీ.. విజయ్ ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడాన్ని తప్పుబట్టింది. తనను అరెస్టు చేయాలంటూ సవాలు విసురుతూ.. 41 మంది మరణించిన అంశాన్ని దారి మళ్లించేందుకు విజయ్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించింది. తొలుత డిసెంబరు 13న షెడ్యూల్ చేసిన పర్యటనను ముందుకు జరపడంపై పలు అనుమానాలు వ్యక్తంచేసింది.


## త్వరలో ఆపరేషన్ సిందూర్ 2.0



అనూప్‌గఢ్: త్వరలో ఆపరేషన్ సిందూర్ 2.0 ఉండబోతోందంటూ భారత ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం రాజస్థాన్‌లోని అనూప్‌గఢ్ లోని ఆర్మీ చెక్ పోస్ట్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాకిస్తాన్‌ను భూగోళంలో లేకుండా చేస్తామంటూ వ్యాఖ్యానించారు. త్వరలో ఆపరేషన్ సిందూర్ 2.0 ఉంటుందని.. సైన్యం సిద్ధంగా ఉండాలన్నారు. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేస్తామంటూ హెచ్చరించారు. "ప్రపంచ మ్యాప్‌లో ఉండాలను కుంటే ఉగ్రవాదాన్ని ఆపి తీరాల్సిందే.. లేదంటే చరిత్ర నుంచి తుడిచిపెట్టుకోవాల్సి వస్తుంది జాగ్రత్త" అని ఆర్మీ చీఫ్ వార్నింగ్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సైన్యం పాక్‌తో చెస్ ఆడిందంటూ వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ 1.0 సమయంలో న్యూఢిల్లీ చూపిన సహనం ఇకపై పునరావృతం కాదు. ఈసారి భారత్ పూర్తిగా సిద్ధంగా ఉంది. పాకిస్తాన్ ప్రపంచ పటంలో ఉండాలా వద్దా అనే విషయాన్ని ఆలోచించేలా చర్యలు తీసుకుంటాం" అని ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. "మీరు పూర్తిగా సిద్ధంగా ఉండండి. భగవంతుడు అనుకుంటే.. ఆ అవకాశం త్వరలోనే వస్తుంది" అంటూ సైనికులకు సూచించారు. ఏప్రిల్ 22న పహల్గాం దాడి అనంతరం ప్రారంభమైన ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాల ఆధారాలను భారత్ ప్రపంచానికి చూపించింది. భారత్ ఆ ఆధారాలను బయటపెట్టకపోయుంటే, పాకిస్తాన్ వాటిని దాచేసేది ..ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాకిస్తాన్‌లో తొమ్మిది లక్ష్యాలను దాడి చేసింది. వాటిలో ఏడును ఆర్మీ, రెండును ఎయిర్ ఫోర్స్ దాడి చేసింది. "మేము లక్ష్యాలను గుర్తించాం ఎందుకంటే మేము కేవలం ఉగ్రవాదులను మాత్రమే నాశనం చేయాలనుకున్నాం" అని ఉపేంద్ర ద్వివేది చెప్పారు.

# భారత్‌తో దౌత్య బంధమే కాదు

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌పై మరోసారి తన ప్రేమను చాటుకున్నారు. భారతీయ సినిమాలు అంటే తనకు ఎంతో ఇష్టమని తెలిపారు. భారతీయ సినిమాలకు రష్యాలో చాలా పాపులారిటీ ఉందని చెప్పారు. సోచిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ పుతిన్ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారతీయ సినిమాలంటే తనకు చాలా ప్రేమ అని, అందుకే ఇండియన్ సినిమాలను రాత్రింబవళ్లు ప్రసారం చేసేందుకు ప్రత్యేకంగా ఓ టెలివిజన్ ఛానెల్‌ను నిర్వహిస్తున్నామని పుతిన్ తెలిపారు. భారత్ వెలుపల ఆ దేశానికి చెందిన సినిమాలను నిరంతరం ప్రసారాలు చేస్తున్న ఏకైక దేశం బహుశా రష్యానేనని అన్నారు. రెండు దేశాల మధ్య రాజకీయ, దౌత్య సంబంధాలు మాత్రమే గాక, సాంస్కృతిక, మానవీయ బంధం కూడా బలంగా ఉందని పేర్కొన్నారు. చాలామంది భారతీయ విద్యార్థులు రష్యాలో చదువుతున్న విషయాన్ని పుతిన్ గుర్తుచేశారు. భారతీయ సంస్కృతి, ముఖ్యంగా సినిమాలపై రష్యన్‌లు విపరీతమైన ఆసక్తి కనబరుస్తారని అన్నారు. కాగా సోవియట్ కాలం నుంచే రష్యాలో భారతీయ సినిమాలకు మంచి ఆదరణ లభిస్తోంది. రాజ్‌కపూర్, మిథున్ చక్రవర్తి లాంటి బాలీవుడ్ స్టార్ల పేర్లు ఇప్పటికీ ప్రతి రష్యన్ ఇంట్లో వినిపిస్తాయి. ప్రచ్ఛన్నయుద్ధ కాలంలో పాశ్చాత్య సినిమాలు రాకుండా మాస్కో నిషేధం విధించింది. దాంతో బాలీవుడ్ చిత్రాలకు ఆదరణ పెరిగింది. 1982లో మిథున్ చక్రవర్తి నటించిన 'డిస్కో డ్యాన్సర్' మూవీ సోవియట్ యూనియన్‌లో ప్రభంజనం సృష్టించింది. ఆ సినిమా చూసేందుకు జనాలు బారులు తీరారు. అది అత్యధిక వసూళ్లు రాబట్టిన ఇండియన్ సినిమాగా నిలిచింది. ఆ



సినిమాలోని 'జిమ్మీ జిమ్మీ ఆజా ఆజా' అనే పాట రష్యాలో మార్మోగిపోయింది. కాగా, భారతీయ సినిమాలపై పుతిన్ తన ప్రేమను వ్యక్తపర్చడం ఇదే తొలిసారి కాదు. గతేడాది బ్రిక్స్ సదస్సు సమయంలోనూ ఇండియన్ మూవీస్‌పై ఆయన స్పందించారు. ఇండియన్ మూవీస్‌ను ప్రచారం చేసేందుకు ప్రత్యేక వేదిక ఏర్పాటు చేస్తామని చెప్పారు.

**భారతీయ సినిమాలంటే చాలా ఇష్టం..**
**వాటి ప్రసారం కోసం రష్యాలో ప్రత్యేక టెలివిజన్ ఛానెల్ ఉంది : పుతిన్**

భారత్-రష్యా మధ్య మంచి సంబంధాలు ఉన్న విషయం తెలిసిందే. రాజకీయంగా, దౌత్యపరంగా రెండు దేశాల మధ్య మంచి సంబంధాలు కొనసాగుతున్నాయి. రష్యా చమురు కొనుగోలు కారణంగా భారత్‌పై అగ్రరాజ్యం అమెరికా విధించిన అధిక టారిఫ్‌లతో మాస్కోతో న్యూఢిల్లీ బంధం మరింత బలపడుతోంది. ఈ నేపథ్యంలో భారత్‌పై రష్యా అధినేత పుతిన్ (%ఎశ్రీఖఎఅఎఱతీ్రాబ్‌ఱఅ%) తన ప్రేమను చాటుకున్నారు. భారతీయ సినిమాలంటే తనకు చాలా ఇష్టమని తెలిపారు. ఇండియన్ ఫిల్మ్స్ (%×అఎఖుఅ జఱఅవమ్ఖ%)కు రష్యాలో భారీ ప్రజాదరణ ఉందని అన్నారు. నల్లసముద్రంలోని రిసార్ట్ నగరం సోచిలో జరిగిన చర్చా కార్యక్రమంలో పుతిన్ మాట్లాడుతూ.. భారతీయ సినిమాలపై తన ప్రేమను చాటుకున్నారు. 'భారత దేశమే కాదు.. భారతీయ సినిమాలంటే మాకు చాలా ఇష్టం. అందుకే భారతీయ సినిమాలను రాత్రి, పగలు ప్రసారం చేసేందుకు ఓ ప్రత్యేక టెలివిజన్ ఛానెల్‌ను నిర్వహిస్తున్నాం. బహుశా భారత సినిమాల ప్రసారానికి ప్రత్యేక టెలివిజన్ ఛానల్ ఉన్న ఏకైక దేశం రష్యానే కావొచ్చు' అని పుతిన్ వ్యాఖ్యానించారు. రష్యా-భారత్ మధ్య రాజకీయంగా, దౌత్యపరంగానే కాకుండా సాంస్కృతిక, మానవతా సంబంధాలు కూడా బలంగా ఉన్నాయని పుతిన్ తెలిపారు. తమ దేశంలో చాలా మంది భారతీయ విద్యార్థులు చదువుతున్నారన్నారు. భారతీయ సంస్కృతి, సినిమాల పట్ల రష్యన్లకు చాలా ఆసక్తి ఉందని పుతిన్ ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. కాగా, సోవియట్ కాలం నుంచే భారతీయ సినిమాలకు రష్యాలో మంచి ఆదరణ ఉంది. రాజ్ కపూర్, మిథున్ చక్రవర్తి వంటి బాలీవుడ్ తారల పేర్లు రష్యాలోని ప్రతీ ఇంట్లో వినిపిస్తాయి. 1982లో మిథున్ చక్రవర్తి నటించిన బ్లాక్‌బస్టర్ 'డిస్కో డాన్సర్' సోవియట్ హయాంలో అత్యధిక వసూళ్లు రాబట్టిన భారతీయ చిత్రంగా నిలిచింది.

## భారత్ అన్నింటినీ బలంగా ఎదుర్కొంటుంది




**ఇంటర్నెట్‌డెస్క్:** ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. హఠాత్తుగా వచ్చిపడే షాక్‌లను స్వీకరిస్తున్న భారత సామర్థ్యం బలంగా ఉందన్నారు. శుక్రవారం దిల్లీలో కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్ 2025లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యం అని పేర్కొన్నారు. 'భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తీవ్రమవుతున్నాయి. ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీస్తున్నాయి. ఇవి భారత్‌కు కూడా దెబ్బే. కానీ, వీటన్నింటినీ బలంగా ఎదుర్కొనే సామర్థ్యం మనకు ఉంది. మన ఆర్థిక పరపతి కూడా అభివృద్ధి చెందుతోంది. యుద్ధాలు, వ్యూహాత్మక పోటీలు, సంఘర్షణ సరిహద్దులను తిరిగి రాస్తున్నాయి. గతంలో బలమైన సంబంధాలు పరీక్షలు ఎదుర్కొంటున్నాయి, కొత్త సంకీర్ణాలు ఉద్భవిస్తున్నాయి. అయితే, మనం ఎదుర్కొంటున్నది తాత్కాలిక అంతరాయం మాత్రమే కాదు.. నిర్మాణాత్మక మార్పులు' అని ఆమె అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని, స్థిరంగా వృద్ధి చెందుతూనే ఉందని నిర్మలా సీతారామన్ తెలిపారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ స్థాయికి రాలేదని, అనేక శక్తిమంతమైన సంస్కరణల ద్వారా వచ్చిందన్నారు.

# పాకిస్థాన్ అణచివేత విధానమే ఈ అశాంతికి దారితీసింది

**ఇంటర్నెట్‌డెస్క్:** పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో అల్లర్లు హింసాత్మకంగా మారి 12 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై భారత ప్రభుత్వం తొలిసారి స్పందించింది. పాకిస్థాన్ అణచివేత విధానమే ఈ అశాంతికి దారితీసిందని విదేశాంగశాఖ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. "పాక్ ఆక్రమిత జమ్మూకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో జరుగుతోన్న నిరసనలు, అమాయక ప్రజలపై పాక్ బలగాల అరాచకత్వంపై పలు కథనాలు మా దృష్టికి వచ్చాయి. పీవోకే లో మానవహక్కుల ఉల్లంఘనపై దాయాదిని జవాబుదారీ చేయాలి" అని అంతర్జాతీయ సమాజాన్ని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ కోరారు. "పాక్ అణచివేత ధోరణితో పాటు ఆ ప్రాంతంలో వనరులను కొల్లగొట్టడమే ఈ అశాంతికి కారణమని మేం విశ్వసిస్తున్నాం" అని దాయాదిని భారత్ నిందించింది. ఈ అల్లర్లకు భారత్ కారణమని పాక్ పరోక్షంగా వ్యాఖ్యలు చేసింది. మన శత్రుదేశానికి ఉపయోగపడేలా నిరసనలకు దిగొద్దని పాక్ మంత్రి అహ్సాన్ ఇక్బాల్ అన్నారు. ఆ దేశ ప్రభుత్వ అశక్తతను భారతపై



రుద్దాలని చూశారు. ఇదిలాఉంటే.. పీవోకే తమ దేశంలో అంతర్భాగమని భారత్ ఎప్పటికప్పుడు స్పష్టం చేస్తూనే ఉంది "కశ్మీర్ విషయంలో భారత్‌కు స్పష్టమైన వైఖరి ఉంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను అప్పగించడం మినహా మరో విషయం లేదు. అంతకుమించి మాట్లాడేది లేదు. ఉగ్రవాదుల అప్పగింతపై వాళ్లు మాట్లాడితే మేమూ మాట్లాడతాం. మరో మాట మాట్లాడే ఉద్దేశం మాకు లేదు. ఇందులో ఎవరి మధ్యవర్తిత్వాన్ని కోరుకోవడం లేదు. ఎవరూ మధ్యవర్తిత్వం వహించాల్సిన అవసరమూ లేదు" అని ఆపరేషన్ సిందూర్ సమయంలో తేల్చిచెప్పింది. కాగా.. సెప్టెంబర్ 26 నుంచి అవామీ యాక్షన్ కమిటీ నేతృత్వంలో కొన్నిరోజులుగా పీవోకేలో నిరసనలు జరుగుతున్నాయి పాక్ ప్రభుత్వం దశాబ్దాలుగా తమను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కుతోందని నిరసనకారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. 70 ఏళ్లకుపైగా పీవోకేలోని ప్రజలకు ప్రాథమిక హక్కులు కూడా కల్పించలేదని వాపోయారు. పీవోకేలో మౌలిక సంస్కరణలు తీసుకురావాలని.. తమ 38 డిమాండ్లను అమలుచేయాలని డిమాండ్ చేస్తూ "షటర్-డౌన్.. వీల్-జామ్" పేరుతో అవామీ యాక్షన్ కమిటీ ఈ ఆందోళనలకు పిలుపునిచ్చింది.? ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తీవ్రమవుతుండడంతో ఆందోళనకారులను చెదరగొట్టేందుకు భారీగా బలగాలను మోహరించింది. ఈ క్రమంలో కాల్పులకు తెగబడటంతో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. 150 మంది వరకు గాయపడ్డారు.

## రెండేళ్ల లోపు చిన్నారులకు దగ్గు మందు వాడకండి.. కేంద్ర ఆరోగ్య శాఖ కీలక ఆదేశాలు

దగ్గు మందు కారణంగా మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో 11 మంది చిన్నారులు మరణించడం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ నేపథ్యంలోనే దగ్గు మందు వినియోగంపై కేంద్ర ప్రభుత్వం కీలక సూచనలు చేసింది. రెండేళ్లలోపు చిన్నారులకు దగ్గుమందు వాడకూడదని




డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డీజీహెచ్ఎస్) హెచ్చరికలు జారీ చేసింది. రెండు నుంచి ఐదేళ్ల లోపు పిల్లలకు అత్యవసరమైతే పరిమితంగా మాత్రమే దగ్గు మందు వాడాలని సూచించింది. మధ్యప్రదేశ్ చింద్వారా జిల్లాలో సెప్టెంబర్ 7వ తేదీ నుంచి 20 వ తేదీ మధ్య దాదాపు 15 రోజుల్లో కిడ్నీ వైఫల్యం కారణంగా 9 మంది మరణించారు. రాజస్థాన్‌లోని సికార్ జిల్లాలో కూడా ఇలాంటి మరణాలే నమోదయ్యాయి. అయితే వారిలో ఐదుగురు కోల్డ్‌రెఫ్ మరొకరు నెక్స్‌ట్రో సిరప్ తీసుకున్నట్లుగా అధికారులు గుర్తించారు. దీంతో కేంద్ర ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ఈ dextromethorphan hydrobromide సిరప్‌లపై అత్యవసర పరిశోధనలు ప్రారంభించింది. నేషనల్ సెంటర్ ఫర్ డిసీస్ కంట్రోల్, ది నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ, ది సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్, ఇతర ఏజెన్సీలు మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో పర్యటించాయి. చిన్నారుల మరణానికి ముందు వాడిన దగ్గు మందు శాంపిల్లను పరిశీలించింది. ఆయా దగ్గు మందులు కలుషితం కాలేదని తేల్చాయి. అలాగే వాటిలో హానికారకమైన డైఎథిలీన్ గ్లైకాల్ ఎథిలీన్ గ్లైకాల్ వంటి కిడ్నీలకు హాని కలిగించే రసాయనాలు లేవని తేల్చింది. ఈ నేపథ్యంలోనే చిన్నారులకు దగ్గు మందును పరిమితంగా వాడాలని డీజీహెచ్ఏ ఆదేశాలు జారీ చేసింది. చిన్నారుల్లో దగ్గు మెడిసిన్ వాడకపోయినా వాటంతట అదే తగ్గుతుందని తెలిపింది. సరిపడా నిద్రతో పాటు సరైన జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుందని పేర్కొన్నారు. దగ్గు మందు తీసుకోవడం వల్ల చిన్నారులు మరణించిన ఘటనపై మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. జలుబు, జ్వరంతో వచ్చే చిన్నారులకు సొంతంగా చికిత్స అందించకూడదని.. తమ వద్దకు వచ్చిన పేషెంట్లను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని ఆదేశించింది. మరోవైపు dextromethorphan hydrobromide syrup బ్యాచ్‌ల పంపిణీని రాష్ట్రవ్యాప్తంగా నిలిపివేశారు.

# బైక్‌ల కంటే కార్లకు బరువు ఎందుకు..? రాహుల్ వివరణపై భాజపా వ్యంగ్యాస్త్రాలు

**ఇంటర్నెట్‌డెస్క్:** కొలంబియా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వేసిన ఓ ప్రశ్నపై భాజపా వ్యంగ్యాస్త్రాలు విసిరింది. కారు బరువు 3000 కేజీలు ఉంటే.. బైక్ బరువు 100 కేజీలే ఎందుకు ఉంటుందని విద్యార్థులతో మాట్లాడుతూ రాహుల్ వివరణ ఇచ్చారు. ఇదేం అర్థంలేని ప్రసంగమంటూ కమలం పార్టీ నేత అమిత్ మాలవీయ ఎక్స్ వేదికగా విమర్శలు చేశారు. ఇంతకీ కాంగ్రెస్ ఎంపీ ఏం మాట్లాడారంటే..? "ఒక వ్యక్తిని తీసుకెళ్లే కారుకు 3000 కేజీల మెటల్ అవసరం. అదే 100 కేజీల మోటార్ సైకిల్‌పై ఇద్దరు ప్రయాణించవచ్చు. 150 కేజీల మెటల్‌తో తయారైన బైక్ ఇద్దరిని ఎలా తీసుకెళ్తుంది..? కారుకు అంత లోహం ఎందుకు అవసరమవుతోంది..?" అని విద్యార్థులతో రాహుల్



మాట్లాడారు. ఆ ప్రశ్నకు సమాధానం చెప్పే ప్రయత్నం చేశారు. "మోటార్ సైకిల్ ప్రమాదానికి గురైనప్పుడు ఇంజిన్ వేరవుతుంది. దానివల్ల మీకు ఎలాంటి ప్రమాదం జరగదు. కారుకు ప్రమాదం జరిగినప్పుడు ఇంజిన్ కారులోపలికి వెళుతుంది. కాబట్టి, మీకు ప్రమాదం జరగకుండా ఇంజిన్‌ను అడ్డుకునేలా కారును డిజైన్ చేస్తారు. ఈ కారు సమస్యకు ఎలక్ట్రిక్ మొబిలిటీనే పరిష్కారం చూపిస్తుంది. అది సెంట్రలైజ్డ్ ఎనర్జీ సిస్టమ్‌ను విచ్ఛిన్నం చేస్తుంది" అని రాహుల్ ప్రసంగించారు.

బజాజ్, హీరో, టీవీఎస్ చాలా గ్రేట్.. రాహుల్ గాంధీ పోస్ట్ దీనిపై భాజపా నేత అమిత్ మాలవీయ ఎక్స్ వేదికగా స్పందించారు. "నేను గతంలో ఎన్నడూ ఇలాంటి అర్థంలేని మాటలు వినలేదు. అసలు రాహుల్ గాంధీ ఏం చెప్పాలనుకున్నారో ఎవరైనా డీకోడ్ చేయగలరా..? చెప్తే నేను సంతోషిస్తాను. లేకపోతే మీకూ నాలాంటి పరిస్థితే ఉందా?" అని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు.

# ఒకే దెబ్బకు రెండు...

-మొదటిపేజీ తరువాయి

ఏ మాత్రం తగ్గలేదని నిరూపించుకోవడానికి కేటీఆర్ సిద్ధమయ్యారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలు కూడా ఫలితాలపై ప్రభావం చూపలేవన్నది జనానికి తెలియజేయాలని భావిస్తున్నారు. తన సోదరి కల్వకుంట్ల కవిత పార్టీ నేతలపై విమర్శలు చేయడంతో ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. కవిత ప్రభావం ఈ ఎన్నికల్లో ఉండకుండా ఉండేలా చూసుకోవాలని నేతలకు కేటీఆర్ ఇప్పటికే దిశానిర్దేశం చేశారు. పార్టీ అధినేత కేసీఆర్ ఈ ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉండనున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అంతా తానే అయి లోకల్ ఎన్నికలను ఎదుర్కొనాలని నిర్ణయించారు. ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక దగ్గర నుంచి ప్రచారం వరకూ నేతలను సమన్వయం చేసుకుంటూ వెళతానని, పార్టీ కోసం గత రెండేళ్లుగా పార్టీ కోసం బాగా పనిచేస్తున్న వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వాలని నేతలను ఆదేశించారు.మరొకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లుగా అవలంబిస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ఎస్ కు అనుకూలంగా మారేలా నేతలు వ్యవహరించాలని కేటీఆర్ ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కంటే కొన్ని సీట్లు అత్యధికంగా గెలిచి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత ఏంటో చెప్పాలని కేటీఆర్ నేతలకు సూచించారు. తాను జిల్లాల వారీగా పర్యటిస్తానని, మరికొన్ని జిల్లాల్లో హరీశ్ రావు కూడా పర్యటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని చెప్పారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు చేసిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన తీరుపై బాకీ కార్డును కేటీఆర్ విడుదల చేశారు. ఈ బాకీ కార్డు ప్రతి ఇంటికి చేరేలా చూడాలని కేటీఆర్ నిర్ణయించారు. స్థానిక సంస్థల ఎన్నికలతో ఇటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అటు కవితను దెబ్బతీసి పార్టీ క్షేత్ర స్థాయిలో బలంగా ఉందన్న విషయాన్ని తెలియజెప్పేలా వ్యవహరించాలని కేటీఆర్ నేతలకు దిశానిర్దేశం చేశారు

# గ్రామాల్లో ఎన్నికల సందడి




**హైదరాబాద్ :** ప్రాదేశిక ఎన్నికలు మహబూబాబాద్ జిల్లాలో రెండు దశల్లో నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలతో గ్రా మాల్లో స్థానిక ఎన్నికల సందడి నెలకొంది. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 18 జెడ్పిటిసి స్థానాలు, 193 ఎంపీటీసీ స్థానాలకు రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహి స్తున్న నేపథ్యంలో జిల్లాలో ఉన్న అధికారులు, పోలీసు బందోబస్తు, ఇతర అవస రాల ప్రాతిపదికన నేపథ్యంలో రెండు విడుదల ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. మొదటి విడతలు 9 జడ్పిటిసి స్థానాలు, వాటి పరిధిలో ఉన్న 104 ఎంపీటీసీ స్థానాలకు, రెండవ విడత 9 జడ్పిటిసి స్థానాలు, వాటి పరిధిలో ఉన్న 89 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు చేపట్టారు.రెండు విడతల్లో జరిగే ఎన్నికలకు బందోబస్తు, సమస్యాత్మక ప్రాంతాల గుర్తింపు పూర్తి చేశారు. 18 జెడ్పిటిసి స్థానాలు, 193 ఎంపీటీసీ స్థానాలకు 1,066 పోలింగ్ కేంద్రాలను ఇప్పటికే ఖరారు చేశారు. మొత్తం 5,56,780 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించాల్సి ఉండగా, 24 మంది రిటర్నింగ్ అధికారులను, 22 మంది అసిస్టెంట్ రిటర్న్ అధికారులను నియమించారు.అలాగే 1,279 మంది పోలింగ్ అధికారులను, 5,858 పోలింగ్ సిబ్బందిని నియమించారు. నామినేషన్ల స్వీకరణకు క్లస్టర్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 142 మంది ఆర్వో, ఏఆర్వో లను నియమించారు. 12 మంది జిల్లాస్థాయి అధికారులను నోడల్ అధికారులుగా నియమించి వివిధ విభాగాల పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించారు.

**మొదటి ఎన్నికలు జరిగే మండలాలు**

బయ్యారం, చిన్న గూడూరు, దంతాలపల్లి, గార్ల, గూడూరు, మహబూబాబాద్, నరసింహులపేట, పెద్ద వంగర, తొర్రూరు ఉన్నాయి. అక్టోబర్ 10 నుండి నామినేషన్ల స్వీకరణ, 23వ తేదీన ఉదయం 7 నుండి సాయంత్రం 5 వరకు పోలింగ్ నిర్వహిస్తారు.

**రెండో దశ ఎన్నికలు జరిగే మండలాలు**

డోర్నకల్, గంగారం, ఇనుగుర్తి, కేసముద్రం, కొత్తగూడ, కురవి, మరిపెడ, నెల్లికుదురు, సిరోలు మండలాలు. అక్టోబర్ 13 నుండి నామినేషన్ల స్వీకరణ, 27వ తేదీ ఉదయం 7 నుండి సాయంత్రం 5 వరకు పోలింగ్ నిర్వహిస్తారు.

**ఎన్నికలు నిర్వహిస్తారా?**

స్థానిక పోరుకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసినప్పటికీ ఎన్నికలు జరుగుతాయా లేదా అన్న అనుమానాలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. రిజర్వేషన్ల అమలులో న్యాయపరమైన చిక్కులు తొలగిపోతాయా, ఎన్నికలు నిర్వహిస్తారా లేదా అన్న అంశం ఈనెల 8న స్పష్టమయ్యే అవకాశాలు ఉన్నాయని, ఆ తరువాతే పోటీ వ్యవహారం చూద్దామని ఆలోచనలో వివిధ పార్టీల నాయకులు ఉన్నట్లు ప్రచారం సాగుతోంది.అయితే మరోవైపు ఇప్పటికే ప్రకటించిన రిజర్వేషన్ల ప్రకారం జడ్పిటిసి, ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేయడానికి చాలామంది నేతలు సన్నాహాలు ప్రారంభించారు. అయితే చాలా చోట్ల తమకు అనుకూలంగా పోటీ చేయడానికి రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో నిరాశకు లోనవుతున్నారు.

**బీసీలకు పెద్దపీట**

మహబూబాబాద్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కొత్తగా ప్రవేశపెట్టిన 42 శాతం బీసీల రిజర్వేషన్ల వల్ల ఈసారి జడ్పిటిసి, ఎంపీపీ స్థానాల్లో బీసీలకు పెద్దపీట లభించింది. 2019లో 16 ఎంపీపీ, 16 జెడ్పిటిసి స్థానాలు ఉండగా బీసీలకు ఎంపీపీ స్థానాల్లో ఒక్కటి కూడా కేటాయించలేదు. ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లో ఆరు స్థానాలు కేటాయించారు. అలాగే 2019లో జరిగిన జెడ్పిటిసి ఎన్నికల్లో బీసీలకు ఒక్క స్థానం కూడా కేటాయించకపోగా ఇప్పుడు ఏడు స్థానాలను కేటాయించడంతో బిసి వర్గాల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

# 26 నుంచి చైనాకు విమాన సర్వీసులు

**న్యూఢిల్లీ :** కోవిడ్-19 , గల్వాన్ లోయలో సైనికుల మధ్య జరిగిన ఘర్షణల కారణంగా ఐదేళ్లుగా నిలిచిపోయిన భారత్-చైనా విమాన సర్వీసులు పునఃప్రారంభం కానున్నాయి. అక్టోబరు 2న భారత విదేశాంగ శాఖ ఈ ఒప్పందాన్ని ప్రకటించింది. ఈ నెల 26 నుంచి విమాన సేవలు మొదలవుతాయి. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడుతున్నాయి. పర్యాటకం, వాణిజ్యం, వ్యాపార భాగస్వామ్యాలను ప్రోత్సహించడమే లక్ష్యం. ఇండిగో కోల్‌కతా-గ్వాంగ్జు సర్వీసులను ప్రకటించింది.కరోనా వైరస్ వ్యాప్తి, గల్వాన్ లోయ ఘర్షణలతో భారత్, చైనాల మధ్య ఐదేళ్లుగా నిలిచిపోయిన విమాన సర్వీసులు.. పునఃప్రారంభం కానున్నాయి. ఇరు దేశాల మధ్య ఈ అంశంపై పలు దఫాలుగా చర్చలు జరిగాయి. తాజాగా డైరెక్ట్ విమానాల పునఃప్రారంభానికి ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరినట్టు భారత విదేశాంగశాఖ అక్టోబరు 2న ప్రకటించింది. వింటర్ షెడ్యూల్‌ను దృష్టిలో ఉంచుకొని.. ఈ నెల చివర నాటికి వివిధ నగరాల మధ్య విమాన సర్వీసులు పునఃప్రారంభించేందుకు భారత్, చైనాలకు చెందిన ఎయిర్‌లైన్స్ ఏర్పాట్లు చేసుకుంటాయని పేర్కొంది. ఈ ఏడాది జనవరి నుంచి ఇరు దేశాల పౌరవిమానయాన అధికారుల మధ్య సాంకేతికస్థాయి చర్చలు జరిగినట్టు తెలిపింది. దీంతో అక్టోబరు 26 నుంచి విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయి.మధ్య సరిహద్దుల్లో ఐదేళ్ల నుంచి నెలకున్న ఉద్రిక్తతల నేపథ్యంలో విమాన సర్వీసులు కూడా నిలిచిపోయాయి. కానీ, ప్రధాని నరేంద్ర మోదీ- చైనా అద్యక్షుడు షీ జిన్ పింగ్‌లు, ఇరు దేశాల విదేశాంగ శాఖ అధికారుల మధ్య జరిగిన భేటీల్లో దీనిపై ప్రధానంగా చర్చించారు.. గత కొద్ది నెలలుగా భారత్, చైనాల మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టి పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకోవడంతో ద్వైపాక్షిక సంబంధాలు క్రమంగా మెరుగుపడుతున్నాయి. ఆగస్టులో షాంఘై సహకార సంస్థ సదస్సు కోసం ప్రధాని చైనా వెళ్లినప్పుడు విమాన సేవల పునఃప్రారంభానికి సూత్రప్రాయంగా అంగీకరించాయి. తాజాగా, అవగాహనకు రావడంతో ఐదేళ్ల తర్వాత భారత్, చైనాల మధ్య నేరుగా విమాన సర్వీసులు మొదలుకానున్నాయి.ఇక, విదేశాంగ శాఖ ప్రకటన వెలువడిన కాసేపటికే చైనాకు విమాన సర్వీసుల పునఃప్రారంభంపై ప్రముఖ ఎయిర్‌లైన్స్ ఇండిగో ప్రకటన చేసింది. కోల్‌కతా నుంచి గ్వాంగ్జు మధ్య అక్టోబరు 26 నుంచి రోజూ నాన్-స్టాప్ సర్వీసులు నడుస్తాయని తెలిపింది. డీజీసీఏ నిబంధనలకు లోబడి ఢిల్లీ-గ్వాంగ్జు విమానాలను త్వరలోనే నడుపుతామని పేర్కొంది.ఇరు దేశాల మధ్య పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి, సరిహద్దు వాణిజ్యం, వ్యూహాత్మక వ్యాపార భాగస్వామ్య మార్గాల పునఃస్థాపనలో భాగంగా ఇండిగో తన ఎయిర్‌బస్ ం320 నియో విమానాలను ఉపయోగిస్తుందని తెలిపింది. ఇరుదేశాల మధ్య డైరెక్ట్ విమాన సర్వీసులు నిలిచిపోవడంతో వ్యాపార, పర్యటక, విద్యా రంగాలపై తీవ్ర ప్రభావం చూపింది. దౌత్యపరమైన సంబంధాలు కొనసాగుతున్నప్పటికీ, ఇరు దేశాల మధ్య సంబంధాలు బెడిసికొట్టిన నేపథ్యంలో ఈ ప్రకటన ఉద్రిక్తతల తగ్గుముఖం పట్టడానికి సంకేతంగా భావిస్తున్నారు. అమెరికా-భారత్ వాణిజ్య చర్చలు, డొనాల్డ్ ట్రంప్ భారతదేశంపై 50 శాతం సుంకాలను విధించిన నేపథ్యంలో ఈ పరిణామం జరిగింది. ఎస్‌సీఓ భేటీ అనంతరం మోదీ, జిన్‌పింగ్ సమావేశమయ్యారు. ఆ తర్వాత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, మోదీ, జిన్‌పింగ్‌లు కలిసి ఫోటోలు దిగారు. దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్కసువెళ్లగక్కడం గమనార్హం.

## మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి కడసారి నివాళులు

-మొదటిపేజీ తరువాయి



అజరామరమైన నాయకుడని, ఆయన మరణం పార్టీకి, ప్రజలకు తీరని లోటని తెలిపారు. స్థానిక ప్రజలు, అభిమానులు పుష్పగుచ్ఛాలు సమర్పించి తమ గౌరవం, కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా ప్రజాసేవలందించిన దామోదర్ రెడ్డి గారు హఠాన్మరణం చెందడం అందరిని తీవ్రంగా కలచివేసింది. ఆయనను కోల్పోవడం ఎవరికీ జీర్ణించుకోలేని విషాదమని పలువురు భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి ఆయన అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చి కన్నీటి నివాళులు అర్పిం చారు. రేపు ఉదయం తుంగతుర్తిలో దామోదర్ రెడ్డి గారి దహన కార్యక్రమాలు జరుగనున్నాయి.

**మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి సీఎం రేవంత్‌రెడ్డి నివాళి**

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. రెండ్రోజుల కిందట హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ దామోదర్‌రెడ్డి మృతిచెందారు. సందర్శనార్థం ఇవాళ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో భౌతికకాయాన్ని ఉంచారు. దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులను సీఎం పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రైతు కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి తదితరులు ఉన్నారు. దామోదర్ రెడ్డి, తాను ఒకేసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టామని, ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని కోదండరెడ్డి కొనియాడారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నాయని... కోలుకుని తిరిగి పార్టీలో ఉంటారని తాము భావించామన్నారు. ఆయన మృతి ఉమ్మడి నల్గొండ జిల్లాకే కాదు తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆర్థిక విధ్వంసం

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ సంపూర్ణ విధ్వంసానికి గురైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. తాజాగా, సెప్టెంబర్ 2025 నెలలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్ల వృద్ధి రేటులో తెలంగాణ దేశంలోనే అట్టడుగున ఉండటం దారుణమని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి సంబంధించిన మరో స్పష్టమైన సూచిక ఇదేనని ఆయన పేర్కొన్నారు. సరిగ్గా రెండేళ్ల క్రితం, కేసీఆర్ సమర్థ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. జీఎస్టీ వృద్ధిలో ఈ పతనం, రేవంత్ రెడ్డి పరిపాలనలో రాష్ట్ర ఆర్థికవ్యవస్థ ఎంత విధ్వంసం పాలయ్యిందో చెప్పే ఒక నిదర్శనమని కేటీఆర్ ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం నుండి ఐటీ వరకూ అన్ని రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి దన్ను ఇవ్వడంతో ఆర్థికవ్యవస్థ పరుగులు తీసి, రికార్డులు తిరగరాసిందని కేటీఆర్ తెలిపారు. కానీ, నేడు కాంగ్రెస్ పాలనలో, పండుగ వచ్చినా, పబ్బం వచ్చినా కూడా అన్ని రంగాలూ నేలచూపులే చూస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం నుండి రియల్ ఎస్టేట్ వరకూ అన్ని రంగాల్లోనూ దైన్యమే తాండవిస్తోందని మండిపడ్డారు. “అరాచకత్వం, అవినీతి, అనుభవలేమి కలగలసిన రేవంత్ పాలనలో తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి గురవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధ్వంసాన్ని వెంటనే ఆపడానికి చర్యలు తీసుకోవాలి” అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.

## లిక్కర్ షాపులకు దసరా కిక్కు..

-మొదటిపేజీ తరువాయి

నుంచి మద్యం విక్రయాలు ఊపందుకున్నాయి. ఈ ఒక్కరోజు రూ. 300 కోట్ల మద్యం బిజినెస్ అయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

**లిక్కర్ షాపులకు దసరా కిక్కు.. భారీగా పెరిగిన మద్యం విక్రయాలు**

తెలంగాణలో మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి. ఈ ఏడాది సెప్టెంబరులోనే రూ.3,046 కోట్ల మేర మద్యం అమ్మకాలు జరిగాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబరు 29న రూ.278 కోట్లు, 30న రూ.333 కోట్లు, అక్టోబర్ 1న రూ.86.23 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ 3 రోజుల్లోనే 60 నుంచి 80శాతం వరకు అమ్మకాలు పెరిగాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు.. రాష్ట్ర వ్యాప్తంగా 29.92 లక్షల కేసుల లిక్కర్, 36.46 లక్షల కేసుల బీర్లు విక్రయించారు. గతేడాదితో పోలిస్తే 7శాతానికిపైగా మద్యం విక్రయాలు పెరిగాయి. మద్యం సేల్స్ పెరగడంతో ఎక్సైజ్ శాఖకు రాబడి పెరిగింది.

## స్వగ్రామంలో దసరా వేడుకలు.. పాల్గొన్న సీఎం రేవంత్



-మొదటిపేజీ తరువాయి

జిల్లా వంగూర్ మండలం కొండారెడ్డపల్లికి హెలికాప్టర్‌లో కుటుంబసభ్యులతో కలిసి ఆయన చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతోపాటు గ్రామస్తులు గజమాలతో స్వాగతం పలికి.. ఆయనపై పూల వర్షం కురిపించారు. అనంతరం ఆ గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత తన నివాసానికి రేవంత్ రెడ్డి చేరుకున్నారు.

సాయంత్రం గ్రామంలోని దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక కట్టమైసమ్మ దేవాలయంలో ఆయన పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి జమ్మిచెట్టు వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మరోవైపు స్వగ్రామంలో దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారని సమాచారం అందడంతో .. ఆ పరిసర గ్రామాల ప్రజలంతా కొండారెడ్డిపల్లెకు భారీగా తరలివచ్చారు. దీంతో ఆ గ్రామం జనసంద్రంగా మారింది. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కొండారెడ్డిపల్లెలో భారీగా పోలీసులు మోహరించారు.

## జైన సమాజం గరిష్ఠ స్థాయిలో ఎదగడానికి ఈ జీటో కనెక్ట్ వేదిక



-మొదటిపేజీ తరువాయి

జైన తత్వం నియంత్రణ మార్గాన్ని చూపిస్తుందన్నారు. ఆధ్యాత్మికత, వ్యాపార రంగం, విద్య, సంస్కృతి కలిసి జైన సమాజం గరిష్ఠ స్థాయిలో ఎదగడానికి ఈ జీటో కనెక్ట్ వేదికగా మారిందన్నారు. ప్రపంచానికి ప్రేరణగా వాణిజ్యం, సాంస్కృతిక భావం, ఆధ్యాత్మికత, సమాజ సేవ లక్ష్యాలను కలిపి రూపొందించిన ఒక సమగ్ర ఈవెంట్‌గా ఆయన అభివర్ణించారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. విలువలతో కూడిన వృద్ధికి చిరునామాగా తెలంగాణ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా మారిందన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అత్యంత అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను కోరారు. ఒకప్పుడు పారిశ్రామికవేత్తలు ప్రభుత్వాలిచ్చే రాయితీలు, ప్రోత్సాహకాలను చూసే పెట్టుబడులు పెట్టేవారన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇప్పుడు వారి ఆలోచన తీరు కూడా మారిందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, యోగా గురువు రాందేవ్ బాబా హాజరయ్యారు.

## సంపాదకీయం

# జీవవైవిధ్యంతోనే మానవ మనుగడ


పాతరాతి యుగం నుంచి నేటి వరకు కూడా ప్రపంచ మానవాళి ఆహారం, ఔషధాలు, గృహనిర్మాణం, ఇంధనం, వస్త్రాల కోసం వనాలపై లేదా అటవీ వృక్ష జంతుజాలాలపై ఆధారపడి ఉంటున్నాడు. ప్రకృతి సహజ అందాల విందులు ఆరబోస్తున్న అటవీ సంపద పర్యావరణ వ్యవస్థను కాపాడడం జరుగుతున్నప్పటికీ మానవ తప్పిదాలతో జంతువుల సంఖ్య తగ్గడం, జీవ వైవిధ్యానికి విఘాతం కలగడం జరుగుతున్నది. అన్ని రకాల వృక్ష జంతు జాతులతో మనిషి కలిసి స్నేహంగా జీవితాలను గడపని యెడల రాబోయే తరాలు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. జంతు సంక్షేమ సమతుల్యత దెబ్బతినకుండా వాటిని రక్షించుకుంటూ, జీవవైవిధ్యానికి పట్టం కట్టవలసిన సమయం ఆసన్నమైనది. భూమిపై సహజంగా జీవితాలను గడుపుతున్న అనేక రకాల జీవరాసులను పరిరక్షించుకోని యెడల పలు జాతులు అంతరించే ప్రమాదంతో పాటు మానవ ఉనికి కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని అందరం తెలుసుకోవాలి. మన పిల్లలకు అపార సంపదలను సంపాదించిపెట్టినప్పటికీ తాగడానికి చుక్క శుద్ధ నీరు, పోల్చుడానికి పరిశుద్ధ గాలి లేనపుడు మనిషి వద్ద ఎన్ని ఉన్నా నిరర్థకమే అవుతాయని తెలుసుకోవాలి. పర్యావరణ వ్యవస్థను కాపాడడం, జీవ వైవిధ్యాలను సంరక్షించడం, సహజ ప్రక్రియలను నియంత్రించడం, మానవ జాతికి కనీస అవసరాలు తీర్చడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరడానికి వన్యప్రాణులు అమూల్య సేవలను అందిస్తున్నాయి. మనిషి అడక ముందే తనకు కావలసిన కనీస అవసరాలైన కూడు, గూడ, గుడ్డను ఇస్తున్న జంతువుల పరిరక్షణ అవసరాలను ప్రజల్లో ఏకరువు పెట్టడానికి, హెచ్చరికలు చేయడానికి "సెయింట్ ఫ్రాన్సిస్ ఆఫ్ అస్సిసీ ఫీస్ట్ డే" రోజు ప్రతి ఏట 04 అక్టోబర్ "ప్రపంచ జంతు సంక్షేమ దినోత్సవం లేదా వరల్డ్ ఆనిమల్ వెల్ఫేర్ డే" నిర్వహించడం జరుగుతున్నది. అడవుల్లో దాదాపు 60,000 వృక్ష జాతులు, 80 శాంతం ఉభయచర జాతులు, 75 శాతం పక్షి జాతులు ప్రపంచవ్యాప్త 1.6 మిలియన్ల ప్రజలకు నేరుగా నిత్యావసరాలను తీర్చుతున్నాయి. నేటి జీవజాతుల్లో దాదాపు ఒక్క మిలియన్ వరకు అంతరించే అంచున ఉన్నాయని భయంకర వాస్తవమే నిజమైతే మానవ శాంతియుత జీవనం బుగ్గిపాలు కావడం తప్పనిసరి. భూమిని, భూగ్రహంపై సహజంగా జీవిస్తున్న జీవరాశులను కాపాడకపోవడం మన కనీస కర్తవ్యం అని తెలుపులతో పాటు జీవవైవిధ్య పరిరక్షణకు అవసర నిధులు కూడా సహకరించడం ప్రధాన అంశమని ఐరాస పేర్కొంటున్నది. ప్రపంచ సగం జిడిపీ ప్రకృతి సంపద మీదనే ఆధారపడి ఉంటున్నది. జీవవైవిధ్య పరిరక్షణకు లేవదా పునర్నిర్మాణానికి ప్రతి ఏట 143 బిలియన్ల డాలర్ల నిధులను ప్రపంచ దేశాలు అందిస్తున్నాయని, ఈ సత్కార్య నిర్వహణకు 824 బిలియన్ డాలర్లు అవసరం అవుతాయని, కనీసం ఏడాదికి 500 బిలియన్ డాలర్లు అయినా ప్రపంచ దేశాలు వెచ్చించాలని ఐరాస ప్రధాన కార్యదర్శి పేర్కొనడం విశేషం. "ఇంటర్నేషన్ ట్రేడ్ ఇన్ ఎండేంజర్డ్ స్పీసీస్ ఆఫ్ వైల్డ్ ఫానా అండ్ ఫ్లోరా" అనే సంస్థ 50వ వర్షికోత్సవం సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో జంతు సంక్షేమ కార్యాలు పటిష్ట పథకాలతో నడవాలి. ప్రపంచ జంతు సంక్షేమ దినం–2025 ఇతివృత్తంగా "జంతు సంరక్షణతో భూగృహ పరిరక్షణ (సేవ్ ఆనిమల్స్, సేవ్ ది ప్లానెట్)" అనబడే అంశాన్ని తీసుకున్నారు. ప్రపంచ మానవాళి ఆయురారోగ్యాలకు జీవవైవిధ్యంతో పాటు పర్యావరణ వ్యవస్థల సమతుల్యత అవసరం అవుతాయని, వీటి సాధనకు అవసరమైన ఆర్థిక నిధులు అందించారని ప్రపంచ దేశాలను, ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలను కోరడం జరుగుతున్నది. ప్రపంచ జంతు సంక్షేమ దినం వేదికగా ప్రజలకు అవగాహన కల్పించడం, వన్యప్రాణులను కాపాడే సంస్థలు లేదా వ్యక్తులను గుర్తించడం, ఆర్థిక నిధుల సేకరణ, ప్రభుత్వాల చొరవ, ప్రజల సహకారం, ఎన్జీవోల చొరవ లాంటి వి నిర్వహిస్తేనే వన్యప్రాణుల పరిరక్షణ ఆవశ్యతకతను వివరించే కార్యశాలలు, సెమినార్లు, ఆన్‌లైన్ లేదా ఆఫ్–లైన్ అవగాహనలు, నిధుల సేకరణ కార్యక్రమాలు, ప్రపంచ దేశాల సమన్వయ సహకారాలు, విజ్ఞాన వితరణలు లాంటివి నిర్వహించడం మంచిది. పర్యావరణ సమతుల్యతకు గొడుగు పట్టడం, జీవవైవిధ్యానికి ఊపిరులూదడం, సహజ అందాలను ఆస్వాదిస్తూ కాపాడుకోవడం లాంటివి నిరంతరం కొనసాగాలి. జీవవైవిధ్య పరిరక్షణతో ఆహార భద్రత, ఔషధాల లభ్యత, శుద్ధ జలాలు/పీల్చే గాలులు, వాతావరణ సానుకూల మార్పులు సమకూరుతాయి. ఈ విషయాలను నేటి మనిషి పెడచెవిన పెట్టి విధ్వంసానికి పాలుపడితే రేపటి తరం మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని, మనం కూర్చున్నా కొమ్మను మనమే నరుక్కోవద్దని గుణపాఠం నేర్చుకోవడంతో పాటు జీవవైవిధ్య దీపం ఉండగానే భూగృహాన్ని లేదా ఇల్లును చక్కదిద్దుకుందాం.

# వామపక్ష భావజాలానికి ప్రతీక



తెలుగు సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేసుకున్న నిర్మాతగా, సామాజిక చైతన్యం కలిగిన ఆలోచనాపరుడిగా, వామపక్ష భావజాలానికి ప్రతినిధిగా నిలిచిన అరుదైన వ్యక్తి తమ్మారెడ్డి గోపాల కృష్ణమూర్తి. 1920 అక్టోబరు 4న కృష్ణా జిల్లా ముదినేపల్లి మండలం చినపాలపర్రులో తమ్మారెడ్డి వెంకటాద్రి, సౌభాగ్యమ్మ దంపతులకు జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే సామాజిక అసమానతలు, అన్యాయాలు తనను కలచివేసేవి. స్వాతంత్ర్యోద్యమం, కమ్యూనిస్టు ఉద్యమాలు, ప్రజా సాహిత్యం, అభ్యుదయ భావజాలం ఆయన వ్యక్తిత్వాన్ని మలిచాయి. గోరా ప్రభావంతో మత మౌఢ్యాలపై విమర్శనాత్మక దృక్పథం పెంచుకున్న ఆయన మాలపల్లిలో సహపంక్తి భోజనాలు చేసి సామాజిక సమానత్వానికి బహిరంగ మద్దతు తెలిపాడు. విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు పార్టీలో చేరి, స్వతంత్ర భారత్ పత్రిక వ్రాత. ప్రతులను గ్రామాల గుండా సర్క్యులేట్ చేస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించారు. ప్రజానాట్య మండలి కార్యక్రమాలకు సైతం ఆయన విశేష మద్దతు అందించారు. ఆయన జీవనంలో ఒక విశేషం వితంతు వివాహం. ఆ కాలంలో సామాజికంగా వివాదాస్పదంగా భావించిన వితంతు వివాహాన్ని స్వయంగా 1945లో కృష్ణవేణిని వివాహం చేసుకోవడం ద్వారా సమాజానికి కొత్త మార్గాన్ని చూపారు. ఆయనకు ఇద్దరు కుమారులు %–% సినీ నిర్మాత, దర్శకుడిగా పేరు గాంచిన తమ్మారెడ్డి భరద్వాజ్, మరో కుమారుడు లెనిన్ బాబు దర్శకుడిగా నాలుగు చిత్రాలు తెరకెక్కించారు. జీవితాంతం ఎవరికీ భారమవ్వకూడదని భావించిన ఆయన చివరి రోజులు వృద్ధాశ్రమంలో గడిపి, 2013 సెప్టెంబరు 16న హైదరాబాద్‌లో కన్నుమూశారు. సినీరంగంలో ఆయన ప్రవేశం మద్రాసులో సినీ కళాకారుల పిల్లలకు ట్యూషన్ టీచర్‌గా పనిచేసిన కాలం నుంచే ఆరంభమైంది. తరువాత ప్రొడక్షన్ విభాగంలో అడుగుపెట్టి తాతినేని ప్రకాశరావు దర్శకత్వంలో రూపొందిన 'పల్లెటూరు' (1952) తొలి చిత్రం కాగా, 'రోజులు మారాయి' (1955) వంటి చిత్రాల్లోనూ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు. సారథి సంస్థలో చీఫ్ ఎగ్జిక్యూటివ్, జనరల్ మేనేజర్ పదవుల్లో పనిచేస్తూ అనేక చిత్రాల నిర్మాణంలో పాలుపంచు కున్నారు. సారథి స్టూడియో ఏర్పాటుకు ఆయన కీలక పాత్ర పోషించారు. సారథినే తన విశ్వ విద్యాలయంగా భావించిన ఆయన, 'ఏరువాక సాగారో' పాటకు వహీదా రెహమాన్‌ను తెరపైకి తీసుకురావడం ద్వారా తన దూరదృష్టిని ప్రదర్శించారు. 1962లో రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్ పేరుతో స్వంత నిర్మాణ సంస్థను స్థాపించిన ఆయన, రెండు దశాబ్దాల కాలంలో లక్షాధికారి (1963), జమీందార్ (1966), బంగారు గాజులు (1968), ధర్మాదాత (1970), సిసింద్రీ చిట్టిబాబు (1971), దత్తపుత్రుడు (1972), డాక్టర్ బాబు (1973), చిన్ననాటి కలలు (1975), అమ్మ నాన్న (1976), లవ్ మ్యారేజ్ (1978), ఇద్దరు కొడుకులు (1982) వంటి పలు ప్రఖ్యాత చిత్రాలను నిర్మించారు. తెలుగు, తమిళ సినీ తారలతో ఆయన చేసిన చిత్రాలు కళాత్మకత, సామాజిక చైతన్యం కలగలిపినవిగా నిలిచాయి. జూబ్లీహిల్స్‌లో ఫిల్మ్‌నగర్ స్థాపనలో ఆయన ముందుండి కృషి చేశారు. నంది అవార్డుల కమిటీలో సభ్యుడిగానూ, ఛైర్మన్‌గానూ వ్యవహరించి, చిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థలోనూ సేవలందించారు. సినిమాను వాణిజ్య ప్రయోజనాలకే పరిమితం చేయకుండా, సమాజ మార్పుకు దోహదపడే సాధనంగా వాడాలని ఆయన విశ్వసించారు. అందుకే ఆయన నిర్మాణాల్లో ప్రజా సమస్యలు, సమానత్వ భావజాలం, వామపక్ష ఆలోచనలు ప్రతిబింబించాయి. మూఢనమ్మకాలు, మతాంధత, కులవివక్షలను ఆయన చిత్రాల ద్వారా, ప్రసంగాల ద్వారా ధిక్కరించారు. కళను ప్రజల ఆయుధంగా మార్చగల సామర్థ్యం ఉందని ఆయన నమ్మకం. అదే విశ్వాసం ఆయన చలనచిత్రాల వైభవంలో ప్రతిఫలించింది. తమ్మారెడ్డి గోపాల కృష్ణమూర్తి కృషికి గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2007లో రఘుపతి వెంకయ్య అవార్డును ప్రదానం చేసింది. బంగారు గాజులు చిత్రానికి నంది అవార్డు, ధర్మాదాత చిత్రానికి ఫిల్మ్‌ఫేర్ అవార్డు లభించాయి. జీవితాంతం ఆయన కొనసాగించిన హేతువాద ధోరణి, వామపక్ష చింతన, ప్రజాస్వామ్య నిబద్ధత ఆయనను ఒక ప్రత్యేకమైన సాంస్కృతిక వ్యక్తిత్వంగా నిలిపాయి. ఆయన వారసత్వం కేవలం సినిమాల్లోనే కాకుండా తెలుగు సమాజంలోనూ సజీవంగా ఉంది. ఆయన చూపిన విలువలు, ఆయన నిలబెట్టిన హేతువాద%–%వామపక్ష దృక్పథం నేటికీ కొత్త తరాలను ప్రభావితం చేస్తున్నాయి. తమ్మారెడ్డి గోపాల కృష్ణమూర్తి జీవితం కళను ప్రజల కోసం అంకితం చేయవచ్చని, సమాజ మార్పు కోసం సృజనాత్మకతను ఆయుధంగా మలచవచ్చని సాక్షాత్కారంగా నిరూపించింది. ఆయన తెలుగు చలనచిత్ర చరిత్రలోనే కాకుండా ప్రజాస్వామ్య చరిత్రలోనూ చిరస్మరణీయుడు.

# అంతరిక్ష రంగంలో భారత్ ఘనత



ప్రపంచవ్యాప్తంగా 04 నుంచి 10 అక్టోబర్ వరకు "ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు" లేదా "వరల్డ్ స్పేస్ వీక్" వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్న శుభ సందర్భంగా ప్రపంచ మానవాళి, ముఖ్యంగా విద్యాలయాల్లో చదువుకుంటున్న విద్యార్థినీవిద్యార్థులు, యువతరం రేపటి అంతరిక్ష ఘన చరిత్రకు నేడు గట్టి పునాదులు వేయడానికి యువత పూనుకోవాలి. 04 అక్టోబర్ 1957 రోజున మానవ నిర్మిత తొలి ఉపగ్రహం 'స్పుత్నిక్–1' అంతరిక్ష కక్షలోకి ప్రవేశపెట్ట బడింది. అదే విధంగా 10 అక్టోబర్ 1967 రోజున ఐరాస చొరవతో అంతరిక్ష పరిశోధనలతో శాంతి స్థాపనకు మాత్రమే కృషి చేయాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ రెండు చారిత్రాత్మక అంతరిక్ష ఘటనలకు గుర్తుగా 04 నుంచి 10 అక్టోబర్ వరకు ఈ వారోత్సవాలు పాటించడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల్లో భాగంగా భారతదేశవ్యాప్తంగా డాక్టర్ సచిన్ బాంబా నేతృత్వంలో విద్యాలయాల్లో యువతకు అంతరిక్ష శాస్త్రం పట్ల అవగాహన కలిపిస్తూ భవిష్యత్తులో వారు అంతరిక్ష రంగాన్ని కెరీర్‌గా తీసుకునే విధంగా ప్రేరణ కల్పించడానికి కృషి జరుగుతున్నది. ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల వేదికగా మన ఇస్రో సాధించిన ఘనకార్యాలను నేటి యువతకు వివరించడం, భారత అంతరిక్ష టెక్నాలజీలో వస్తున్న పెను ఆఘధునిక మార్పులను ఎక్కువుగా పెట్టడం, నేటి యువ తరాన్ని అంతరిక్ష రంగం వైపుకు ఆకర్షించడం, అంతరిక్ష రంగంలో వస్తున్న టెక్నాలజీ మార్పులను ఆసక్తికరంగా ప్రయోగ పూర్వకంగా వివరించడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడం ఉచితంగా ఉంటుంది. భారతీయ యువతను 'స్టెమ్' కోర్సుల వైపు ఆకర్షించడానికి "స్పేస్ ఆన్ వీల్స్", "స్పేస్ ట్యూటర్స్"లను వినియోగించడం, అంతరిక్ష ఆవిష్కరణ గూర్చి విడమర్చా తెలుపడం, జాతీయ అభివృద్ధితో పాటు సమైక్యతను సాధించడం, విద్యాలయాల్లో అంతరిక్ష అంశాల్లో పలు పోటీలను నిర్వహించడం లాంటివి నిర్వహించాలి. 2025 ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల ఇతివృత్తంగా "అంతరిక్షంలో ఆవాసం" లేదా "లివింగ్ ఇన్ స్పేస్" అనబడే అంశాన్ని తీసుకొని వివరించడం కొనసాగుతున్నది. సాంప్రదాయ ఖగోళ శాస్త్రంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం చేస్తూ ముందుకు సాగడం ముఖ్యమని కూడా అవగాహన కల్పించడం జరుగుతోంది. అంతరిక్ష శాస్త్రం పట్ల యువత దృష్టిని ఆకర్షిస్తూ, వారిని అంతరిక్ష కోర్సుల వైపు మరల్చడం అనే ప్రధాన ఉద్దేశంతో పలు కార్యక్రమాలను పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించడం నేటి అవసరంగా భావించాలి. ఇస్రో శాస్త్రవేత్తలతో ముఖాముఖి, ప్లానిటోరియం సందర్శనం, శాస్త్రజ్ఞులతో ప్రసంగాలు, అంతరిక్ష అంశాల్లో పోటీలు, శుభాంశ్ శుక్లా లాంటి వ్యోమగాములతో ప్రసంగాలు లాంటివని ఏర్పాటు చేయడం వల్ల మంచి ఆశించిన ఫలితాలు సిద్ధిస్తాయని నమ్మాలి. మన ప్రతిష్టాత్మక ఇస్రో విభాగం మన జాతి గౌరవవేతనం చిహ్నంగా ప్రస్తుతించాలి. భారత అంతరిక్ష పరిశోధనలతో మానవాళికి ఎనలేని ప్రయోజనాలు ఒనగూరుతాయని తెలుసుకోవాలి. కమ్యునికేషన్స్, వాతావరణ మార్పులు, విపత్తుల ముందస్తు అంచనాలు, టెలివిజన్ ప్రసారాలు, వ్యవసాయరంగ ప్రయోజనాలు, విపత్తు నివారణ చర్యలకు ఉపక్రమించడం, దేశ ఆర్థికాభివృద్ధి, జీవన ప్రమాణాలు పెరగడం, స్మార్ట్‌ఫోన్,/ఆన్‌లైన్ లాంటి అనువర్తనాలను కలిగిస్తున్న ఇస్రో సేవలకు కృతజ్ఞతలు తెలియజేద్దాం, అంతరిక్ష శాస్త్రవేత్తలకు సలాం కొడదాం.

# జీవవైవిధ్య పరిరక్షణలో వన్యప్రాణులు

పాతరాతి యుగం నుంచి నేటి వరకు కూడా ప్రపంచ మానవాళి ఆహారం, ఔషధాలు, గృహనిర్మాణం, ఇంధనం, వస్త్రాల కోసం వనాలపై లేదా అటవీ వృక్ష జంతుజాలాలపై ఆధారపడి ఉంటున్నాడు. ప్రకృతి సహజ అందాల విందులు ఆరబోస్తున్న అటవీ సంపద పర్యావరణ వ్యవస్థను కాపాడడం జరుగుతున్నప్పటికీ మానవ తప్పిదాలతో వన్యప్రాణుల సంఖ్య తగ్గడం, జీవ వైవిధ్యానికి విఘాతం కలగడం జరుగుతున్నది. అన్ని రకాల వృక్ష జంతు జాతులతో మనిషి కలిసి స్నేహంగా జీవితాలను గడపని యెడల రాబోయే తరాలు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వన్యప్రాణుల సమతుల్యత దెబ్బతినకుండా వాటిని రక్షించుకుంటూ, జీవవైవిధ్యానికి పట్టం కట్టవలసిన సమయం ఆసన్నమైనది. భూమిపై సహజంగా జీవితాలను గడుపుతున్న అనేక రకాల జీవరాసులను పరిరక్షించుకోనిఎడల పలు జాతులు అంతరించే ప్రమాదంతో పాటు మానవ ఉనికి కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని అందరం తెలుసుకోవాలి. మన పిల్లలకు అపార సంపదలను సంపాదించిపెట్టినప్పటికీ తాగడానికి చుక్క శుద్ధ నీరు, పోల్చుడానికి పరిశుద్ధ గాలి లేనపుడు మనిషి వద్ద ఎన్ని ఉన్నా నిరర్థకమే అవుతాయని తెలుసుకోవాలి. పర్యావరణ వ్యవస్థను కాపాడడం, జీవ వైవిధ్యాలను సంరక్షించడం, సహజ ప్రక్రియలను నియంత్రించడం, మానవ జాతికి కనీస అవసరాలు తీర్చడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరడానికి వన్యప్రాణులు అమూల్య సేవలను అందిస్తున్నాయి. మనిషి అడక ముందే కూడు, గూడ, గుడ్డను ఇస్తున్న వన్యప్రాణుల పరిరక్షణ అవసరాలను ప్రజల్లో ఏకరువు పెట్టడానికి, హెచ్చరికలు చేయడానికి ప్రతి ఏట 02 –08 అక్టోబర్ "జాతీయ వన్యప్రాణి వారోత్సవాలు" లేదా నేషనల్ వైల్డ్‌లైఫ్ వీక్" నిర్వహించడం జరుగుతున్నది. అడవుల్లో దాదాపు 60,000 వృక్ష జాతులు, 80 శాంతం ఉభయచర జాతులు, 75 శాతం పక్షి జాతులు ప్రపంచవ్యాప్త 1.6 మిలియన్ల ప్రజలకు నేరుగా నిత్యావసరాలను తీర్చుతున్నాయి. నేటి జీవజాతుల్లో దాదాపు ఒక్క మిలియన్ వరకు అంతరించే అంచున ఉన్నాయని భయంకర వాస్తవమే నిజమైతే మానవ శాంతియుత జీవనం బుగ్గిపాలు కావడం తప్పనిసరి. భూమిని, భూగ్రహంపై సహజంగా జీవిస్తున్న జీవరాశులను కాపాడకపోవడం మన కనీస కర్తవ్యం అని తెలుపులతో పాటు జీవవైవిధ్య పరిరక్షణకు అవసర నిధులు కూడా సహకరించడం ప్రధాన అంశమని ఐరాస పేర్కొంటున్నది. ప్రపంచ సగం జిడిపీ ప్రకృతి సంపద మీదనే ఆధారపడి ఉంటున్నది. జీవవైవిధ్య పరిరక్షణకు లేవదా పునర్నిర్మాణానికి ప్రతి ఏట 143 బిలియన్ల డాలర్ల నిధులను ప్రపంచ దేశాలు అందిస్తున్నాయని, ఈ సత్కార్య నిర్వహణకు 824 బిలియన్ డాలర్లు అవసరం అవుతాయని, కనీసం ఏడాదికి 500 బిలియన్ డాలర్లు అయినా ప్రపంచ దేశాలు వెచ్చించాలని ఐరాస ప్రధాన కార్యదర్శి పేర్కొనడం విశేషం. భారతీయ "డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యూజియమ్స్ అండ్ జూస్" అనే సంస్థ జాతీయ స్థాయిలో వన్యప్రాణుల పరిరక్షణ కార్యాలు పటిష్ట పథకాలతో నడవాలి. భారత ప్రజలు, భూగోళం పరిరక్షణకు పెట్టుబడులు పెట్టడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. దేశ జనాభా ఆయురారోగ్యాలకు జీవవైవిధ్యంతో పాటు పర్యావరణ వ్యవస్థల సమతుల్యత అవసరం అవుతాయని, వీటి సాధనకు అవసరమైన ఆర్థిక నిధులు అందించాలని కోరడం జరుగుతున్నది. జాతీయ వన్యప్రాణి వారోత్సవాల వేదికగా ప్రజలకు అవగాహన కల్పించడం, వన్యప్రాణులను కాపాడే సంస్థలు లేదా వ్యక్తులను గుర్తించడం, ఆర్థిక నిధుల సేకరణ, ప్రభుత్వాల చొరవ, ప్రజల సహకారం, ఎన్జీవోల చొరవ లాంటి వి నిర్వహిస్తేనే వన్యప్రాణుల పరిరక్షణ ఆవశ్యతకతను వివరించే కార్యశాలలు, సెమినార్లు, ఆన్‌లైన్ లేదా ఆఫ్–లైన్ అవగాహనలు, నిధుల సేకరణ కార్యక్రమాలు, ప్రపంచ దేశాల సమన్వయ సహకారాలు, విజ్ఞాన వితరణలు లాంటివి నిర్వహించడం మంచిది. పర్యావరణ సమతుల్యతకు గొడుగు పట్టడం, జీవవైవిధ్యానికి ఊపిరులూదడం, సహజ అందాలను ఆస్వాదిస్తూ కాపాడుకోవడం లాంటివి నిరంతరం కొనసాగాలి. జీవవైవిధ్య పరిరక్షణతో ఆహార భద్రత, ఔషధాల లభ్యత, శుద్ధ జలాలు/పీల్చే గాలులు, వాతావరణ సానుకూల మార్పులు సమకూరుతాయి. ఈ విషయాలను నేటి మనిషి పెడచెవిన పెట్టి విధ్వంసానికి పాలుపడితే రేపటి తరం మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని, మనం కూర్చున్నా కొమ్మను మనమే నరుక్కోవద్దని గుణపాఠం నేర్చుకోవడంతో పాటు జీవవైవిధ్య దీపం ఉండగానే భూగృహాన్ని లేదా ఇల్లును చక్కదిద్దుకుందాం.

# అంగరంగ వైభవంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు





**అందోల్,అక్టోబర్03(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో గురువారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ముందుగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇందూర్ ఆశ్రమ పీఠాధిపతి చెన్న మల్లిఖార్జున స్వామి, ముఖ్యవక్తగా విచ్చేసిన వడ్డేటి భూమేష్ (మెదక్ విభాగ్ ప్రచారక్) భారతమాత దుర్గాదేవి అమ్మవారు,ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ కేశవరావు బలిరామ్ పంత్ హెడ్గేవార్ గురూజీ చిత్రపటాలకు పూజాకార్యక్రమం నిర్వహించి జ్యోతి ప్రజ్వలన గావించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి చెన్న మల్లిఖార్జున స్వామి మాట్లాడుతూ... మన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని,మన దేశాన్ని ధర్మాన్ని కాపాడాల్సి వచ్చినప్పుడు ముందుండాలని పిలుపునిచ్చారు. అందరికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ముఖ్యవక్త వడ్డేటి భూమేష్ మాట్లాడుతూ... రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్,ను 1925 విజయదశమి పర్వదినాన డాక్టర్ కేశవరావు బలిరామ్ పంత్ హెడ్గేవార్ మహారాష్ట్రలోని నాగపూర్,లో కొద్దిమందితో స్థాపించి నేడు లక్షల మంది స్వయంసేవకులు హిందు ధర్మం కోసం పాటుపడుతున్నారు.పకృతి విపత్తులు,ఆపద సమయాన స్వచ్ఛందంగా వివిధ రకాల సేవ కార్యక్రమాలు చేస్తూన్న సంస్థ ఆర్ఎస్ఎస్ అని తెలిపారు,అలాగే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించడానికి గల కారణాలు,స్థాపించిన తర్వాత ఎదురైన సవాళ్ళను సవివరంగా వివరించారు. ప్రతిఒక్కరు కూడా పంచ పరివర్తన్(5పనులను) చేయాలని సమాజంలోని హిందువులందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి మన ధర్మ సంరక్షణ కోసం పాటుపడేవిధంగా చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు.స్వదేశీ వస్తువులనే వినియోగించాలని కుటుంబ వ్యవస్థను విచిన్నం కాకుండా అందరూ ఉమ్మడి కుటుంబంగా ఉండాలని, రూల్స్ ను తూచా తప్పకుండా పాటించాలని పర్యావరణ పరిరక్షణ కొరకు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని అలాగే పురుగు మందులు వాడ కుండా సేంద్రియ వ్యవసాయం చేస్తూ భూమిని కాపాడాలని ప్రకృతిని కాపాడేందుకు చెట్లను పెంచి వాటి పెరుగుదలకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు అనంతరం పురవిధులగుండా స్వయంసేవకులు పథసంచలన్ నిర్వహించారు.

# ఉప్పల్ లో అంబరాన్ని అంటిన దసరా సంబరాలు







**పల్లె వాతావరణం ఉట్టిపడేలా దసరా ఉత్సవాలు**

**భారీగా తరలివచ్చిన పట్టణ ప్రజలు**

**పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరైన టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

**ఉప్పల్,అక్టోబర్03(సూర్యరేఖ)** ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందుముల పరమేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ కార్పొరేటర్లు మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి,భూపతిరెడ్డి నర్సిరెడ్డి తదితరులు విచ్చేశారు. ఈ సందర్భంగా జమ్మి పూజ,రావణ దహనం తదితర కార్యక్రమాలు అతిథుల చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ఉప్పల్ పట్టణ పెద్దలు,ప్రముఖులు దుబ్బ నరసింహారెడ్డి కందికంటి అశోక్ కుమార్ గౌడ్, సల్ల రాజిరెడ్డి,పాశికంటి నాగరాజు బజార్ జగన్నాథ్ గౌడ్,బాకారం లక్ష్మణ్,బోపనపల్లి సుధాకర్ రెడ్డి,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,తెల్కల మోహన్ రెడ్డి,ఈగ అంజయ్య,బొమ్మగోని దాస్ గౌడ్ లింగంపల్లి రామకృష్ణ,బజారు రామరాజ్ గౌడ్ బజారు పాండు గారు,పూజాల ప్రభాకర్ మేకల రామకృష్ణ రెడ్డి,బూసం రఘునాథ్ రెడ్డి,ఈగ సంతోష్ ముదిరాజ్ సల్ల ప్రభాకర్ రెడ్డి ఆగంరెడ్డి,గౌరిగ ఐలయ్య,దేవి రెడ్డి,మంద మురళి కృష్ణరెడ్డి,గౌరిగే నాగేష్,వర్కల మదన్ సుంకు శేఖర్



రెడ్డి,ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# దసరా మహోత్సవాల్లో పాల్గొన్న గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్






**ఉప్పల్,అక్టోబర్ 03(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ కే.ఎల్.రెడ్డి నగర్ కమ్యూనిటీ హాల్ లో బెంగాలీ ఆనందో ఉత్సవ్ సంఘ్ ఆధ్వర్యంలో దసరా మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిధిగా గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ...బెంగాలీ ఆనంద ఉత్సవ సంఘం ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం ఆనందదాయకంగా ఉందన్నారు. చెడుపై మంచిని సాధించిన ఉత్సవాలే దసరా సంబరాలు అని పేర్కొన్నారు.ఎప్పుడు చెడిపోయి మంచి గెలుస్తూనే ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా నల్లంపల్లి గ్రామంలో విజయదశమి వేడుకలు -పలు ప్రాంతాల్లో అట్టహాసంగా రావణ



**అందోల్,అక్టోబర్03(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా భక్తి శ్రద్దలతో విజయదశమి వేడుకలు అంబరాన్నంటాయి.గ్రామంలో ప్రజలు ఆనందోత్సవాల నడుమ దసరా వేడుకలు చేసుకున్నారు.తొమ్మిది రోజుల పాటు వివిధ అలంకారాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి రోజు శమీ పూజ, ఆయుధ పూజ,వాహనాలకు పూజలు చేసుకున్నారు. ఒకరికొకరు జమ్మీ ఆకు ఇచ్చిపుచ్చుకుంటూ ఆత్మీయ ఆలింగానాలు చేసుకుని శుభాకాంక్షలు తెలుయజేసుకున్నారు. పలు ప్రాంతాల్లో రావణాసురుని దహన కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించారు.

## పిఎంఎన్ఆర్ మహిపాల్రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా భరత్ నగర్ కాలనీ ప్రజలు దసరా వేడుకలు..



**అందోల్,అక్టోబర్03(సూర్యరేఖ)**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం భరత్ నగర్ లో అంగరంగ వైభవంగా భక్తి శ్రద్దలతో దసరా పండగ జరుపుకున్నారు.జంబీ చెట్టుకు గ్రామ పెద్దలు పూజలు చేసి జమ్మీ ఆకు దేవాలయంలో పెట్టారు.ఒకరికొకరు జమ్మీ ఆకు ఇచ్చిపుచ్చుకుంటూ ఆత్మీయ ఆలింగానాలు చేసుకుని శుభాకాంక్షలు తెలుయజేసుకున్నారు.ఈ ఏడాది గ్రామ ప్రజల ఐక్యమత్యంగా కలిసి మెలిసి పండగ జరుపుకోవడం సంతోషంగా ఉందని పెద్దలు మహిపాల్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు

## మాజీ మంత్రి దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి నివాళు అర్పించిన సీఎం..



**ఉప్పల్,అక్టోబర్ 03(సూర్యరేఖ)** మాజీ మంత్రి దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి శుక్రవారం పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు.సీఎం రేవంత్ రెడ్డితో కలిసి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి నివాళి అర్పించారు.అనంతరం దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన నాచారం డివిజన్ నాయకులు



**ఉప్పల్,అక్టోబర్ 03(సూర్యరేఖ)** విజయదశమి పండుగను పురస్కరించుకొని శుక్రవారం నాచారం డివిజన్ నాయకులు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డిని వారి కార్యాలయంలో కలిసి ఘనంగా సత్కరించి దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అసత్యంపై సత్యం,అన్యాయంపై న్యాయం,అధర్మంపై ధర్మం గెలిచిన రోజుగా విజయదశమిని జరుపుకుంటామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం,ఆరోగ్యం,ఐశ్వర్యం నింపాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్,విట్టల్ యాదవ్, భూపాల్ రెడ్డి,కట్ట బుచ్చన్నగౌడ్,చంద్రశేఖర్,దాసరి కర్ణ,వాసు,ఈశ్వర్,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో చిలుకానగర్ లో ఘనంగా దసరా సంబరాలు



రావణ దహన కాండ-జమ్మి పూజ





**ఉప్పల్,అక్టోబర్03(సూర్యరేఖ)** చిల్కానగర్ దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా దసరా సంబరాలు జరిగాయి.చిల్కానగర్ చౌరస్తాలో రావణ సంహారం మేళా నిర్వహించారు. గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ...దసరా ఉత్సవ సమితి స్థాపించి పది సంవత్సరాలు పూర్తి అవుతుందిని, అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేస్తున్నా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.భారీ సంఖ్యలో పాల్గొన్నా ప్రజలు శ్రీరాముడి ఊరేగింపు, జమ్మి పూజ,ఆడపడుచుల ఆటపాటల మధ్యలో రంగు రంగుల బాణాసంచా వెలుగులతో ఎంతో ఘనంగా దసరా ఉత్సవాలు జరిగాయి. కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా చిల్కానగర్ కాంటెస్టడ్ కార్పొరేటర్ గోనె శైలజ పాల్గొన్ని చిల్కానగర్ డివిజన్ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసి రావణ సంహారం చేశారు. కార్యకమం అసాతం చూపరులను కన్నుతిపకుండా నడిచింది. చిల్కానగర్ వివేకానంద చౌరస్తా మొత్తం జనసంద్రంగా మారింది.స్థానిక పెద్దలు యువకులు మాట్లాడుతూ...గోనె శ్రీకాంత్ ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ ప్రజలందరినీ ఒకచోట చేసి అందరం కలిసికట్టుగా సంఘటితంగా ఉండాలని,ఉత్సవాల ప్రాముఖ్యతను మన సంస్కృతికి,సాంప్రదాయాలను ఉట్టిపడేలా ధర్మం యొక్క గొప్పతనం గురించి గోనె శ్రీకాంత్ తెలియజేస్తున్నారని తెలిపారు.ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ... ప్రజాసమస్యల పై పోరాడుతూ తన వంతుగా పేద ప్రజలకు అండగా సహాసహాకారలు అందిస్తూ.. ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో ఉంటూ చిల్కానగర్ అభివృద్ధి కోసం ప్రజల పక్షాన గోనె శ్రీకాంత్ పోరాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గోనె అంజయ్య ముదిరాజ్ బూరుగుల రమేష్ గౌడ్,దాసరి కృష్ణ, అంబటి జగదీష్ ముదిరాజ్,కొంపల్లి బాలరాజు ముదిరాజ్ గంగిరెడ్డి గోపాల్ రెడ్డి,ముక్కాలు రామకృష్ణ చాతరాసి సిద్ధిరాజు,ఆడెపు అంజయ్య, కొంపల్లి రవీందర్,దాసరి సిద్ధయ్య జిన్నా లక్ష్మి నారాయణ పైడిపాల సాయిలు,రామచంద్రర్, పారుపాటి రాంరెడ్డి కావాలి నర్సింహ్మ,గుర్రాల మల్లేష్,బొమ్మ రమేష్, సిక్కరి కృష్ణ ముదిరాజ్, అశోక్ చారి తన్నీరు కొండల్ రావు,కంచర్ల అరవింద్ రెడ్డి సంఘీ స్వామి యాదవ్,ఎక్కలదేవి నర్సింహ్మలు గుర్రాల భీమ్మయ్య,తౌటి కృష్ణ ముదిరాజ్,కుమ్మరి దశరథ శ్రీనివాస్ యాదవ్, కేశవులు,నలవేలి రఘు(శేఖర్),చెక్క శ్రీను, మహేందర్,రాజు,జైదు రమేష్ మాధవేని మమత, దొంతి ప్రభావతి పాల్గొన్నారు.దసరా ఉత్సవ సమితి సభ్యులు మడిపడిగే శ్రీనివాస్,డప్పు దత్తసాయి, వేంకటేష్ యాదవ్,దివిటి రామరాజ్ కొట్టం ఉపేందర్ రెడ్డి జి.పరశురామ్,ఇంద్రరాల రమేష్ ఆకుల రుషికేశ్, సునీల్ నాయక్,పెరుమాళ్ శివకుమార్,శివనందు తమ్మల సాయి,రాచకొండ శివకుమార్, శ్రీకాంత్ చారి,సబ్బని సత్యనారాయణ జేమ్స్ సాధు గౌడ్ ఆడెపు భాను దండు నవీన్,సుమన్ నాయక్, చల్లా నివాస్,బాలు ముదిరాజ్,డప్పు కిరణ్, చిన్నబోయిన అనిల్ చింతపండు సురేష్,శ్రీపాల్ పటేల్ బూడిద సదనంద్ గౌడ్,సబినయ్ యాదవ్, అభినయ్ నిఖిల్ సంతోష్,ఆర్ఎస్ రాజు,జైదు అక్కు,రాజేష్ సురేష్ మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# కార్వాన్ నియోజకవర్గం పరిధిలో పలు ప్రాంతాలల్లో ఘనంగా దసరా వేడుకలు



పలు ప్రాంతాలలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న దేవరవంశీ



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్ 03(సూర్యరేఖ)** విజయదశమి పర్వదిన వేడుకలు కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని పలుప్రాంతాలల్లో ఘనంగా జరిగాయి. విజయదశమి పర్వదినం సందర్భంగా దేవాలయాలు ఆధ్యాత్మికతను సంతరించుకున్నాయి. భక్తుల రద్దీతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి. విజయదశమి సందర్భంగా జియాగూడ డివిజన్ డబుల్ బెడ్ రూమ్స్ క్రీడా మైధనం,కార్వాన్ కేసరి హనుమాన్ ఆలయం లంగర్ హౌస్,పురానాపూల్ మూసి పరివాహక తదితర ప్రాంతాలల్లో కళాకారుల అమ్మవారి వేషధారణలో ప్రదర్శనలు బ్యాండు మేళాలతో పురవీధుల గుండా భారీ బతుకమ్మలతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం రాత్రి ఆశేష జనవాహినిని మధ్య రావణ దహనం,శమీ వృక్షం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేలాదిగా తరలివచ్చిన జనం కేరింతల మధ్య పెద్ద ఎత్తున బాణసంచా పేలుళ్లతో రావణ దహనం కార్యక్రమాన్ని చేపట్టారు.పలు ప్రాంతాలలో జరిగిన వేడుకల్లో భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ పాల్గొని మాతా రాణి అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు.

# నిరుపేదలకు భూమి పంపిణీ చేస్తాం

భారత కమ్యూనిస్టు పార్టీ

**బెల్లంపల్లి,అక్టోబర్ 03(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని 31వ వార్డులో సింగరేణికి చెందిన ఏండ్లనాటి సౌత్ క్రాస్ మైన్ ఆక్రమణకు గురవుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదకరంగా మారిన ఈ ప్రాంతంలో సింగరేణి అధికారులు హెచ్చరిక బోర్డులు పెట్టినా,కొంతమంది ఆక్రమణదారులు విచ్చలవిడిగా భూమిని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తాయి.గతంలోనూ ఇదే స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నించగా,భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ సమితి,31వ వార్డు ప్రజలు అన్ని పార్టీల నాయకులతో కలిసి పోరాడి ఆ భూమిని కాపాడిన విషయం తెలిసిందే..కోట్ల రూపాయల విలువ చేసే ఈ స్థలాన్ని కొంతమంది ఒక కుల సంఘానికి చెందిన వ్యక్తులు రాత్రికి రాత్రే దేవాలయ విగ్రహాలు ప్రతిష్టించి పెద్ద ఎత్తున ఆక్రమించేందుకు యత్నించగా, ప్రజలంతా ఏకమై సింగరేణి అధికారులపై ఒత్తిడి తెచ్చారు.ఆ తర్వాత ఆ స్థలంలో చెట్లను నాటడం, సింగరేణి భూమి అని బోర్డులు పెట్టించడం జరిగింది.ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి మాట్లాడుతూ... ఈ భూమిని మళ్లీ కబ్జా చేయాలని ప్రయత్నిస్తే మేము నిర్లక్ష్యం చేయమని,ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి ఈ స్థలంలో ఎర్రజెండాలు పాతి వారికి భూములు కేటాయిస్తాం..కేసులకు భయపడే పరిస్థితి లేదు. ప్రజల కోసం జరిగే పోరాటంలో ఎదురయ్యే ఎలాంటి కేసులనైనా మేము భరిస్తాం..కమ్యూనిస్టు పార్టీగా మేము సిద్ధంగా



ఉన్నాం..ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం దీన్ని గమనించాలి" అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొంకుల రాజేష్,జిల్లా కౌన్సిల్ సభ్యుడు రత్నం రాజం,31వ వార్డు శాఖ కార్యదర్శి గుండా ప్రశాంత్,నాయకులు మహేందర్ రెడ్డి,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఉప్పల్ దసరా సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్




**ఉప్పల్,అక్టోబర్03(సూర్యరేఖ)** ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో ఉప్పల్ దసరా ఉత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ హాజరైన కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్,కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.అనంతరం నిర్వహించిన రావణ దహన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తిలకించారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని పేర్కొన్నారు.పార్టీ నాయకులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సరైన న్యాయం జరుగుతుందన్నారు.అసత్యంపై సత్యం,అన్యాయంపై న్యాయం, అధర్మంపై ధర్మం గెలిచిన రోజుగా విజయదశమిని జరుపుకుంటామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం,ఆరోగ్యం,ఐశ్వర్యం నింపాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వెల్లివిరిసిన మతసామరస్యం..


దుర్గామాత స్వాములకు అన్నదాన భిక్ష పెట్టిన ముస్లిం సోదరుడు..



**నిజాంపేట,అక్టోబర్03(సూర్యరేఖ)**మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రులో భాగంగా దుర్గామాత మాలధారణ ధరించిన స్వాములకు గ్రామానికి చెందిన మస్తాన్ బాబా అన్నదాన బిక్ష పెట్టి మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారతదేశంలో హిందూ ముస్లిం బాయ్ అనే పదానికి నిదర్శనంగా కుల మతాలకు అతీతంగా దేవుడు ఒక్కడే అనే సిద్ధాంతంతో అన్నదాన భిక్ష కార్యక్రమం చేపట్టామని స్వాములకు భిక్షపెట్టడం ఆ దేవుడిచ్చిన వరంలా భావిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగరాజు కోశాధికారి తిరుమల్ గౌడ్,సదాశివలింగం,రాములు గౌడ్,జిపి స్వామి తిరుపతి,వినయ్ గౌడ్,స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు..






**నిజాంపేట,అక్టోబర్03(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శ్రీదుర్గామాత ఉత్సవ కమిటీ,తిప్పనగుల్ల గ్రామంలో శ్రీచైతన్య యూత్ గ్రామ పెద్దల సమక్షంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...స్వతంత్రానికి మార్గము చూపిన గాంధీ సత్యమేవ జయతే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాది భారతీయుల స్వేచ్ఛ స్వతంత్రాన్ని అందించిన జాతిపిత మాత్మ గాంధీజీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, చైతన్య యూత్ సభ్యులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీగా మొదటి ర్యాంకు సాధించిన ప్రణయ్ సాయికి సన్మానం..




**నిజాంపేట,అక్టోబర్03(సూర్యరేఖ)** శ్రీసాయి నర్సింగ్ హోమ్ డాక్టర్ శ్రీనివాస్ అల్లుడు గ్రూప్ వన్ లో స్టేట్ మొదటి ర్యాంక్ డిఎస్పీగా సాధించడం హర్షం వ్యక్తం చేస్తూ గురువారం డాక్టర్ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించడం జరిగింది.డీఎస్పీగా మొదటి ర్యాంకు సాధించడం సంతోషంగా ఉందన్నారు.తన కష్టానికి మంచి ఫలితం వచ్చిందని ప్రణయ్ సాయి అభినందించారు.

## పార్టీ కార్యకర్త ప్రమోద్ తండ్రిని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,అక్టోబర్ 03 (సూర్యరేఖ)** డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డకి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ప్రమోద్ తండ్రి రమేశ్ అనారోగ్యంతో బాధపడుతున్న స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షులు కాసం మైపాల్ రెడ్డి,పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్న..

ఎమ్మెల్యే గడ్డం వినోద్




**బెల్లంపల్లి,అక్టోబర్03(సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పష్టం చేశారు. బెల్లంపల్లి పట్టణంలోని బాలగంగాధర్ తిలక్ స్టేడియంలో జరిగిన రామ్ లీలా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కుల, మతాలకతీతంగా ప్రజలంతా ఏకమై రామనామస్మరణలో పాల్గొనడం ప్రశంసనీయం అని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ...ప్రజల కోసం అభివృద్ధి పథకాలను ముందుకు తీసుకువెళు న్నాం.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం,రోడ్ల అభివృద్ధి పనులు వేగంగా పూర్తి అవుతున్నాయి.బెల్లంపల్లి ప్రజలకు మెరుగైన వసతులు అందించడం మా బాధ్యత అని పేర్కొన్నారు.కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...గడ్డం వినోద్ ఎల్లప్పుడూ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నారని రోడ్లు,ఇళ్ల వంటి అభివృద్ధి పనులు ఆయన నాయకత్వంలో జరుగుతున్నా యని తెలిపారు.అదే సమయంలో,కొందరు ప్రత్యర్థులు మాత్రం ఎమ్మెల్యే పేరుతో లేనిపోని మాటలు ప్రచారం చేస్తూ తమ రాజకీయాలకు చాటు కోవాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్,ఇందు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.జై కాంగ్రెస్ జైజై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేస్తూ గడ్డం వినోద్ నాయకత్వం మరింత వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## పదవి బాధ్యతలు చేపట్టిన నూతన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్..



**నారాయణపేట,అక్టోబర్03 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లాకు నూతన ఎస్పీగా వచ్చిన డాక్టర్ వినీత్ కి ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి,అనంతరం జిల్లా ఎస్పీగా పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగింది.ఇంతకు ముందు కొత్త గూడెం ఎస్పీగా, మాదాపూర్ (డీసీపీ) డిప్యూటీ కమిష నర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వ ర్తించి బదిలీపై నారాయణపేట జిల్లా ఎస్పీగా రావడం జరిగింది.వీరు 2017 (బ్యాచ్) సంవత్సరంలో ఐపీ ఎస్ గా నియమితులయ్యారు.డిఎస్పి నల్లపు లింగయ్య జిల్లా పోలీస్ అధికారులు ఎస్పీకి పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# బెల్లంపల్లి మండలం అంకుశం గ్రామ విద్యార్థి నీట్ పరీక్షలో తర్వాత సాధించిన భువనేశ్వర్‌కి సన్మానం





**బెల్లంపల్లి,అక్టోబర్ 03(సూర్యరేఖ)** బెల్లంపల్లి మండలంలోని అంకుశం లింగదరిగూడ గ్రామానికి చెందిన చునారు కార్ గురుదాస్ కుమారుడు చునారు కార్ భువనేశ్వర్ ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన నీట్ పరీక్షలో 380 మార్కులు సాధించి.ఎంబీబీఎస్ కోర్సు చేయడానికి అర్హత సాధించాడు.ఈ సందర్భంగా అతని ఇంటికి వెళ్లి బెల్లంపల్లి మండల సిపిఐ కార్యదర్శి కామ్రేడ్ బొంతల లక్ష్మీనారాయణ చంద్రవెల్లి సింగిల్ విండో డైరెక్టర్ కామ్రేడ్ మూల శంకర్ గౌడ్,అంకుశం గ్రామ సిపిఐ శాఖ కార్యదర్శి కామ్రేడ్ బొంతల హనుమంతు భువనేశ్వర్‌ను సాలువతో సన్మానించారు. భువనేశ్వర్ తండ్రి తిర్యాని మండలం గిన్నెదరి ప్రైమరీ హెల్త్ సెంటర్లో అటెండర్‌గా పనిచేస్తున్నారు.నిరుపేద కుటుంబం నుండి మా అంకుశం పంచాయతీకి చెందిన విద్యార్థి ఎంబీబీఎస్ సీటు సాధించడం గర్వకారణమని స్థానికులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు పాల్గొని భువనేశ్వర్‌కు అభినందనలు తెలిపారు.

# ఘనంగా(దసరా)విజయదశమి పండుగ వేడుకలు






**ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహిషాసుర మర్దిని దహన కార్యక్రమం..**

**నిజాంపేట,అక్టోబర్03(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా గురువారం దసరా పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో శ్రీదుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కాషాయ ధ్వజారోహణ కార్యక్రమం చేపట్టి మహిషాసుర మర్దిని దహనం చేపట్టారు.అనంతరం గ్రామస్తులు డబ్బు చప్పుల మధ్య ఊరేగింపుగా తరలి స్థానిక పెద్దమ్మ దేవాలయం వద్ద పాలపిట్టను దర్శించుకుని జంబి చెట్టుకు పూజలు చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామ పురోహితులు విశ్వేశ్వర శర్మ మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం గ్రామస్తుల సహకారంతో పాలపిట్టను చూసి దసరా పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటామని తెలిపారు.దసరా పండుగ రోజు పాలపిట్టని చూస్తే విజయానికి చిహ్నంగా భావిస్తూ జంబిని తీసుకుని ఒకరికి ఒకరు అలాయి భళాయి చేసుకుని స్నేహపూర్వకంగా పండుగ వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. హిందూ బంధువులందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అలాగే నందిగామలో బాట పోచమ్మ ఆలయం వద్ద జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి దసరా పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో పురోహితులు వేలేటి లక్ష్మణ శాస్త్రి, రామ్మోహన్ శాస్త్రి,ఉత్సవ కమిటీ సభ్యులు చల్మేటి నాగరాజు తిరుమల గౌడ్ రాములుగౌడ్,రంజిత్ గౌడ్, చీకోటి వెంకటేశం వై.వెంకటేశం,మాజీ సర్పంచ్ బజార్ తిరుమలగౌడ్,మాజీ ఎంపిటిసి వెంకటస్వామి, పప్పుల కిష్టారెడ్డి,వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ వెంకట్ రెడ్డి, మాసుల కృష్ణ,జిపి స్వామి వినయ్ గౌడ్,తిరుపతి, శ్రీనివాస్ గౌడ్,సంగు స్వామి నాలం శ్రీనివాస్ గౌడ్ బాగా తిరుమల్ ఆకుల రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలు





**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్03(సూర్యరేఖ)** గోల్కొండ భాగ్,కార్వాన్ నగర్ కేశవస్వామీ బస్తీ,జియాగూడ మున్సిపల్ క్రీడా మైదానంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాలు,విజయదశమి ఉత్సవాలు జియాగూడ డివిజన్ కార్పొరేటర్ బిహిని దర్శన్ సహకారాలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుదర్శన్ గౌడ్ జి.ఎస్.టి ఆఫీసర్,వక్తగా లింగం శ్రీధర్ జీ,అతిధులుగా బస్తీ ప్రముఖ్ చాట్ల వజ్రలింగం సిఎంఏ మాననీయనగర సంఘచాలక్,లు పాల్గొని భారత మాతకు,ఆర్ఎస్ఎస్ ప్రముఖుల చిత్రపటాలకు పూల మాలలు వేసి,వారి సేవలను స్మరించుకుంటూ మాట్లాడుతూ... పరమ పూజనీయ డా.కేశవరావ్ బలీరామ్ హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘాన్ని1925లో విజయదశమి పర్వదినాన స్థాపించారని సమరసతతో కూడిన సంఘటిత భారతదేశ నిర్మాణంలో నిమగ్నమైన సంఘం విజయదశమికి 100 సంవత్సరాలు పూర్తిచేసుకోబోతున్నశుభ తరుణంలో ఏర్పాటు చేసిన ఉత్సవ వేడుకలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రముఖులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## చల్మెడలో అంగరంగ వైభవంగా విజయదశమి పండుగ వేడుకలు

**హాజరైన రాచకొండ అడిషనల్ డిసిపి నంద్యాల నరసింహారెడ్డి, సీఐ వెంకట రాజాగౌడ్**



**నిజాంపేట,అక్టోబర్03(సూర్యరేఖ)** మండలం చల్మెడ గ్రామంలో వెలిసిన శ్రీతిరుమలనాథ స్వామి సన్నిధిలో అంగరంగ వైభవంగా విజయదశమి దసరా మహోత్సవ వేడుకలను ఘనంగా చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాచకొండ అడిషనల్ డిసిపి నంద్యాల నర్సింహారెడ్డి రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజాగౌడ్,హాజరై జమ్మి చెట్టు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్సైరాజేష్ మాట్లాడుతూ...చల్మెడ గ్రామంలో ప్రాచీనమైనటువంటి శ్రీతిరుమల స్వామి ఆలయంలో విజయదశమి పండుగ వేడుకలను గ్రామ ప్రజలే కాకుండా చుట్టుముట్టు గ్రామాల ప్రజలు హాజరై పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.పూర్వకాలం పండుగలు చేపట్టినట్టుగా గ్రామస్తులందరూ కలిసి పండుగ జరుపుకోవడం గొప్ప విషయం అన్నారు.అలాగే జంబి చెట్టు పూజ అనంతరం స్వామివారి పల్లకి సేవ కార్యక్రమం చేపట్టారు. మరోసారి మండల ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రామ్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చప్పట ముత్యంరెడ్డి తాజా మాజీ సర్పంచ్ చప్పట నరసింహారెడ్డి,డైరెక్టర్లు బాజా రమేష్ ఎల్లాగౌడ్,కాకి రాజయ్య,బొమ్మేన మల్లేశం తుమ్మల రమేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు





**ఉప్పల్,అక్టోబర్03(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డినగర్ కాలనీలో ఘనంగా దసరా ఉత్సవాలు నిర్వహించారు పల్లె వాతావరణం ఉట్టిపడేలా దసరా ఉత్సవాలు ఎంతగానో అలరించాయి.వెంకట్ రెడ్డినగర్ కాలనీలో 2వ సారి బస్టాండ్ మైదానంలో రావణ దహనం,జిమ్మీ చెట్టు పూజ,పాలపిట్ట దర్శనం కార్యక్రమం నిర్వహించారు. దసరా సంబరాల్లో పాల్గొన్న ప్రతి ఆడపడుచుకు గాజులు బొట్టు చీరలు ఆకారపు అరుణ్ పటేల్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దసరా ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీలకతీతంగా పాల్గొన్న ఈ సంబరాలు పెద్దఎత్తున ప్రజలు హాజరై దసరా ఉత్సవాలను తిలకించారు.

# బాలాజీనగర్ కాలనీలో అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్ 03(సూర్యరేఖ)** బాలాజీనగర్ కాలనీ సంక్షేమ సంఘం పాలక మండలి ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.జమ్మి చెట్టు వద్ద షమీ పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జాతీయ ఎస్సి కమిషన్ మాజీ సభ్యులు రాములన్నా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.సంఘం అధ్యక్షులు వెంకటరావు ఉపాధ్యక్షులు వి.వెంకట రమణ,ప్రధాన కార్యదర్శి సామ సురేందర్ రెడ్డి,జాయింట్ కార్యదర్శి జి.సంతోష్,కోశాధికారి మామిడి వెంకటేశ్వర్లు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్న పలువురిని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...హిందూ కాలపట్టిక ప్రకారం ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం పదవ రోజున ప్రపంచవ్యాప్తంగా హిందూ పౌర సమాజం దసరా విజయదశమి వేడుకలను అత్యంత ఉత్సాహభరితంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం జరుగుతున్నదన్నారు. శ్రీరాముడు రాక్షస రావణుడిని సంహరించిన పవిత్ర రోజుగా మాత్రమే కాకుండా దుర్గాదేవి మహిషాసురుడిని వరించిన రోజుగా కూడా పర్వదినం జరుపుకోవడం కొనసాగుతున్నదని మహిషాసురుడనే రాక్షసుడితో తొమ్మిది రోజులు యుద్ధం చేసిన దుర్గాదేవి పదవ రోజుల ఆ రాక్షసుడిని సంహరించడం,పాండవులు అజ్ఞాతవాసం పూర్తి చేసుకొని తిరిగి తమ ఆయుధాలను జమ్మెట్టుపై నుంచి తీసి పూజలు చేసిన అనంతరం కౌరవులను ఓడించారని కూడా మనం శమీ పూజలు నిర్వహిస్తాం,జమ్మి ఆకును బంగారంగా భావించి మన ఆత్మీయులతో పంచుకుంటూ,అందరం క్షేమంగా,సురక్షితంగా ఉండాలని ప్రార్థనలు చేస్తామని తెలిపారు.చేడుపై మంచి,అన్యాయంపై న్యాయం,అధర్మంపై ధర్మం విజయంగా విజయదశమి పర్వదినం నిలుస్తుందని అన్నారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన పాండుయాదవ్



**రాజేంద్రనగర్,అక్టోబర్03(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డికి డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పాండు యాదవ్ మాట్లాడుతూ...నిత్యం ఎల్లప్పుడూ ప్రజల సేవలో ముందుంటూ ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున యువ నాయకులు తోకల శ్రీనివాస్ రెడ్డి అని వ్యాఖ్యానించారు.నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో,ఆయురారోగ్యాలతో జీవితాంతం సంతోషంగా ఉండాలని ఆ భగవంతున్ని కోరుతున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి,తలారి చిన్న,మన్మోహన్ రెడ్డి,భూషణ్,రామకృష్ణ,శంకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## *కేంద్ర మంత్రికి వీడ్కోలు పలికిన రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి*





**రాజేంద్రనగర్,అక్టోబర్03(సూర్యరేఖ)** హైదరాబాద్ లోని హైటెక్స్ లో నిర్వహించిన జీతో సమావేశానికి ముఖ్యఅతిథిగా యూనియన్ డిఫెన్స్ మినిస్టర్ రాజ్ నాథ్ సింగ్ పాల్గొనడంతో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆయనను బేగంపేట ఎయిర్పోర్ట్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఢిల్లీకి తిరుగు ప్రయాణంలో భాగంగా శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.కేంద్రమంత్రికి వీడ్కోలు పలికారు.

## గాంధీజీకి ఘన నివాళులు..



**నారాయణపేట,అక్టోబర్03 (సూర్యరేఖ)** భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన మహనీయుడు మహాత్మాగాంధీ జయంతి వేడుకలను గురువారం జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు.గాంధీజీ చిత్రపటానికి ఆర్డీఓ రామచంద్రనాయక్ పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ గాంధీజీని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు.అహింసామార్గం లో బ్రిటిష్ వారితో పోరాడి భారత దేశానికి స్వాతంత్రం అందించిన మహాత్ముడు గాంధీజీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం..

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



**నారాయణపేట,అక్టోబర్03(సూర్యరేఖ)**జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన జిల్లా ఎస్పీ మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీడాక్టర్ వినీత్ పోలీస్ అధికారులు,సిబ్బందితో కలిసి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...అక్టోబర్ 2న మనం జరుపుకునే గాంధీ జయంతిని ఐక్యరాజ సమితి ప్రకటన తర్వాత ప్రపంచ వ్యాప్తంగ అంతర్జాతీయ ఆహింస దినంగా జరుపుకుంటారు.సత్యం,అహింస సత్యాగ్రహం అనే మూడు ఆయుధాలతో బ్రిటిష్ వారిపై పోరాటం చేసి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన గొప్ప యోధుడు గాంధీజీ అని,నేటి యువతరం గాంధీజీ జీవన మార్గాన్ని అనుసరించా లని సూచించారు.దేశంలో అన్ని కులాలు అన్ని మతాల వారు కలిసిమె లిసి ఉండాలని సంకల్పించిన గొప్ప మానవతావాది గాంధీజీ.అలాంటి గొప్ప నాయకుని ఆదర్శంగా తీసుకుని మనము ప్రజలకు సేవ చేయాలని,కష్టపడే తత్వం అలవర్చు కోవాలని తెలిపారు.పోలీసులు ప్రజలకు మంచి సేవలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ.నరసింహ ఆర్ఎస్ఐ శ్వేత పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## కేంద్రమంత్రి రాజ్నాథ్ సింగ్ కు స్వాగతం పలికిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్



**ఉప్పల్,అక్టోబర్ 03(సూర్యరేఖ)** జీటో (జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్)కనెక్ట్ - 2025 కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాద్ కు వచ్చిన కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కి బేగంపేట విమాశ్రయం వద్ద బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు,మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్,లతో కలిసి హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ స్వాగతం పలికారు.


## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి..

**వర్రీ లలిత్ నందా**



**రాజేంద్రనగర్, అక్టోబర్03 (సూర్యరేఖ)** అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వర్రీ లలిత్ నందా అన్నారు.గురువారం రాజేంద్రనగర్ లోని మాణిక్యమ్మ కాలనీ అమ్మవారి నిమజ్జనానికి ఆయన ఉమ మహేశ్వరి,చంద్రకాంత్,సాయికిరణ్,తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్

**ఉప్పల్,అక్టోబర్03(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ దసరా పండుగను పురస్కరించుకొని కుటుంబ సమేతంగా హబ్సిగూడ వెలుగుగుట్ట కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చెడు ఆపై మంచి సాధించిన విజయానికి సంగీతం ఈ విజయదశమి పండుగ అని విజయదశమి పర్వదినాన ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ ఆకనకదుర్గ అమ్మవారి ఆశీస్సులతో సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనసు పూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ వ్యవస్థాపక సభ్యులు గౌరిగే మల్లేష్ వారి కుటుంబ సభ్యులు కార్పొరేటర్ గీత ప్రవీణ్ కి అమ్మవారి నవరాత్రుల్లో అలంకరించిన చీర ప్రసాదాలు వేద పండితులతో ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అసమర్ధ పాలనలో అభివృద్ధి కుంటుబడింది

**రాజేంద్రనగర్ అభివృద్ధిలో 20 ఏళ్లు వెనుకబడింది..**
**ఎమ్మెల్యేని గెలిపించి ప్రజలు పశ్చాతాప పడుతున్నారు..**
**మార్పు కోరుకుంటున్న నియోజకవర్గం ప్రజలు..**
**విద్య అందించి మార్పు తీసుకురావాలి అనుకున్నాం..**
**సీనియర్ నాయకులు తోకల శ్రీశైలంరెడ్డి**



**రాజేంద్రనగర్,అక్టోబర్ 03(సూర్యరేఖ)** స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అసమర్ధ పాలనతో అభివృద్ధి కుంటుపడిందని,అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీనియర్ నాయకులు తోకల శ్రీశైలంరెడ్డి ఆరోపించారు.శుక్రవారం మైలార్ దేవ్ పల్లిలోని ప్రగతి కాలనీలో ఆయన స్వగృహంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ బిజెపి ఇన్చార్జ్,కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాత్రికేయులతో చిట్ చాట్ చేశారు.ఈ సందర్భంగా తోకల శ్రీశైలంరెడ్డి మాట్లాడుతూ...రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే నిర్లక్ష్యం,వ్యక్తిగత ప్రయోజనాల అభివృద్ధిలో 20 ఏళ్ల వెనకబడిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాబోయే 20 ఏళ్లలో మార్పు తీసుకురావాలని,అది విద్యతోనే సాధ్యమవుతుందని,విద్య సంస్థలను అభివృద్ధి చేయడానికి పునాదులు వేయడానికి శ్రీకారం చుట్టామని,అయితే ప్రజలు అధి గ్రహించకుండా అసమర్ధ నాయకుడిని ఎన్నుకున్నందుకు వెనకబడి పోయామని పశ్చాతాప పడుతున్నారని గుర్తు చేశారు.ప్రజల కోసం పనిచేయాల్సిన ఎమ్మెల్యే స్వార్థ ప్రయోజనాల కోసం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందుండాల్సింది పోయి కనీసం వసతులు కూడా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అభిప్రాయపడ్డారు. నియోజకవర్గంలో అనేక ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రముఖులు నివాసాలు ఉండే ప్రాంతంగా అభివృద్ధికి నోచుకుందని అయితే ఆ స్థాయిలో అభివృద్ధి జరగక ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అనే చందాగా కనీసం రోడ్లు,డ్రైనేజీ, మంచినీటి సరఫరా లేక ప్రజలు అవస్థల పాలవుతున్నారన్నారు.స్థానిక ఎమ్మెల్యేను నాలుగు సార్లు ప్రజలు గెలిపిస్తే ప్రజల కోసం పనిచేయాల్సింది పోయి స్వార్థం కోసం అభివృద్ధిని విస్మరించి తాను,తన కుటుంబం అభివృద్ధి చెందారని ఆరోపించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీలు మారుతున్నట్లు చెప్పుకొచ్చాడు ఆ తరువాత నియోజకవర్గ అభివృద్ధిని విస్తరించాడు తప్ప ఆయన ఒరగపెట్టింది ఏమి లేదని తోకల శ్రీశైలంరెడ్డి చురకలు అంటించారు.తన అభివృద్ధే ధ్యేయంగా అవినీతి,అక్రమాలకు పాల్పడుతున్నారని పరోక్షంగా ఆరోపించారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి




**దసరా ప్రజలందరికీ జీవితంలో సంతోషం నింపాలి..**
**మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి**
**సబితా ఇంద్రారెడ్డికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎస్.వెంకటేష్**

**రాజేంద్రనగర్,అక్టోబర్03(సూర్యరేఖ)** అమ్మవారి ఆశీస్సులతో భారాస పార్టీ తరపున ప్రజల సమస్యలపై పోరాటం కొనసాగించాలని మాజీమంత్రి,మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,లు అన్నారు. విజయదశమిని పురస్కరించుకొని మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి మాజీ మంత్రి సబితారెడ్డితో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విజయదశమి పర్వదినం చెడుపై మేలు సాధించిన రోజు అని వ్యాఖ్యానించారు.ఈ పవిత్ర దినం ప్రజలందరికీ స్ఫూర్తినిస్తూ,ప్రతి ఇంటా ఆనందం ఆరోగ్యం ఐశ్వర్యం నిండాలని మనసారా కోరుకుంటున్నట్లు వివరించారు.“ఈ పండుగ సన్మార్గం సత్యం సద్బుద్ధికి చిహ్నం. శ్రీసీతారాముల ఆశీస్సులతో ప్రతి ఇంటా ధర్మం శాంతి సమృద్ధి వెల్లివిరియాలి, ”అని సబితారెడ్డి ఆకాంక్షించారు.తెలంగాణ ప్రజలందరికీ మంచి జరగాలని,సుఖశాంతులు కలగాలని ఆశిస్తున్నామని సూచించారు.ఈ పండుగ ప్రతి ఒక్కరికీ విజయం,శుభఫలితాలను అందించాలని సబితా ఇంద్రారెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి దారమోని రమేష్ ముదిరాజ్ లక్ష్మీరాజ్,నోముల రాము యాదవ్ రాజేష్ యాదవ్,గుమ్మడి కుమార్,ఈర్లపల్లి ప్రవీణ్ జి.రాజు,చికెన్ రాజు,శ్రీకాంత్ రెడ్డి,రాజ్ కుమార్ ప్రదీప్,అశోక్ కుమార్,లయన్ కార్తీక్ సునీల్ వెంకటరమణ పోతురాజు రమేష్ శివారెడ్డి బాలాజీ నరేష్,అనిల్ శ్రీకాంత్ నాని రమేష్ చింటూ తదితరులు పాల్గొన్నారు.

## నవజ్యోతి యూత్ క్లబ్ నూతన అధ్యక్షునిగా మంగళారం శ్రీనివాస్



**రాజేంద్రనగర్,అక్టోబర్03(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షునిగా మంగళారం శ్రీనివాస్ నియమితులైనారు. ఉపాధ్యక్షులుగా జి.మురళీ మోహన్,పి.రవీందర్, ప్రధానకార్యదర్శిగా శ్యామల గంగాధర్,సంయుక్త కార్యదర్శులుగా జి.యశ్వంత్ (నాని), ఈ.శ్రీకాంత్, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎం.హరినాథ్,క్రీడల కార్యదర్శిగా ఎం.ప్రవీన్ కుమార్,సాంస్కృతిక కార్యదర్శిగా డి.నర్సింహ్మారాజు,కోశాధికారిగా ఎం.వినయ్ కుమార్,ఉపకోశాధికారిగా ఎం.సాయి. సందీప్,లు నియమితులైనారు.ఈ ఎన్నికలు క్లబ్ పూర్వ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వేముల వెంకటేశ్,ఎస్.వెంకటేశ్,కోశాధికారి జి.వేణుగోపాల్, క్లబ్ వ్యవస్థాపక సభ్యులు డాక్టర్ వి.శ్రీరాములు, వి.లక్ష్మీనారాయణ,ఎస్ శ్యాందాస్,ఎస్ జగదీశ్వర్, మాజీ అధ్యక్షులు ఎంఎ.నయీమ్,పి.ఈశ్వర్. బి.పద్మారావు. వి.యాదగిరి,ల ఆధ్వర్యంలో జరిగాయి.

## సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేసి పార్టీ పటిష్ఠతకు పాటుపడతం..

**కూరాకుల కృష్ణ**



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్03(సూర్యరేఖ)** జాతిపిత మహాత్మాగాంధీ గాంధీ జయంతి సందర్భంగా గురువారం హైదరాబాద్ లంగర్ హౌస్ లోని బాపూఘాట్ వద్ద గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు.బాపూఘాట్ వద్ద నివాళులు అర్పించిన శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజక వర్గం ఏబ్లాక్ కూరాకుల కృష్ణ పాల్గొని నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఏబ్లాక్ కూరాకుల కృష్ణ కరచాలనం చేసి పార్టీ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేసి పార్టీ పటిష్ఠతకు పాటు పడతం అన్నారు.

## సబితా ఇంద్రారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రనగర్ బీఆర్ఎస్ నాయకులు



**రాజేంద్రనగర్,అక్టోబర్03(సూర్యరేఖ)** అమ్మవారి కరుణ కటాక్షాలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి,డి.రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డిని వారి నివాసం శ్రీనగర్ కాలనీలో మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జె.చిత్తారి,నోముల రాముయాదవ్,పచ్చ శ్రీనివాసులు,మహేందర్ ముదిరాజ్ శివ ముదిరాజ్,ఈ.ప్రవీణ్,జగదీష్,గంజి రాజు,శివారెడ్డి,సమ్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,ఉపేందర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయిమాలిక్



**రాజేంద్రనగర్, అక్టోబర్03 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలు సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మాలిక్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో శ్రవణ్,ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్,భరత్ మల్లేష్,దినేష్ భాస్కర్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# వర్రీ తులసీ రామ్ జీవితం నేటి యువతకు ఆదర్శం





దివంగత వర్రీ తులసీ రామ్,కు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**రాజేంద్రనగర్,అక్టోబర్03(సూర్యరేఖ)** మాజీ పార్లమెంటు సభ్యులు,దివంగత వర్రీ తులసీ రామ్ నేటి యువతకు ఆదర్శమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వర్రీ లలిత్ నందా అన్నారు.దివంగత వర్రీ తులసీ రామ్ జయంతి సందర్భంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో వారు చేసిన గొప్ప కార్యక్రమాలను నెమరు వేసుకుంటూ మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు. అట్టడుగు వర్గాల నుంచి వచ్చిన వర్రీ తులసీ రామ్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు.యువత రాజకీయాల్లోకి రావాలని వర్రీ తులసీ రామ్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకుని కుల,మత రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంబాల రాజు,రాధాకృష్ణ,వేం వందనం,దాసరి రమేష్ మంత్రి చంద్ర శేఖర్,శ్రీకాంత్,పతియర నరసింహ పచ్చ నరసింహ,పత్తి రాజు,ప్రీతం గొడుగు సంజీవ,శంకర్,మంగళారం శ్రీనివాస్ మల్కారం ప్రసాద్ పెంటయ్య జంగయ్య మోహన్ శివ కాంగ్రెస్ నాయకులు నయీం ముదుమాల శ్రీకాంత్ చెరుకుల రవి,శంకర్ యాదవ్ నికిల్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## పీజీ సీట్లు పొందిన విద్యార్థులు 8వ తేదీలోపు సెల్ఫ్ రిపోర్టు చేయాలి.




**బెల్లంపల్లి,అక్టోబర్03(సూర్యరేఖ)**బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాలలో ఎంఏ పొలిటికల్ సైన్స్,ఎంఏ ఇంగ్లీష్,ఎంకామ్ పీజీ కోర్సులలో సిపి గెట్ ద్వారా మొదటి విడతలో సీటు పొందిన అభ్యర్థులు ఈనెల 8వ తేదీలోపు కళాశాలలో సెల్ఫ్ రిపోర్ట్ చేయాలని ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.సీటు పొందిన అభ్యర్థులు ఒరిజినల్ టిసి,ఇతర విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్, సెల్ఫ్ రిపోర్టింగ్ ఫీజు ఆన్లైన్లో చెల్లించి అక్నాలెడ్జ్మెంట్ కళాశాలలో అందజేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది నెంబర్లు 99592 69975, 9440937675,లలో కళాశాలలో సంబంధిత పీజీ విభాగంలో సంప్రదించాలని కోరారు.

## కామారెడ్డి జిల్లా కేంద్రంలో కత్తిపోట్ల కలకలం..

**కామారెడ్డి,అక్టోబర్ 03(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం అర్ధరాత్రి పత్తి పోట్ల కలకలం రేపింది.కామారెడ్డి పట్టణ కేంద్రంలో పాత బస్టాండు సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది.పాత బస్టాండ్ ప్రాంతంలో దుర్గా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం అమ్మవారికి చివరి రోజు మరియు దసరా పండగ కావడంతో పలుచోట్ల దాండియా ఆడారు.దాండియా వద్ద రెండు గ్రూపుల మధ్య ఘర్షణ చోటు చేసుకున్నట్టుగా తెలుస్తుంది ఈ క్రమంలో రెండు గ్రూపులకు చెందిన యువకులు మద్యం మత్తులో ఒకరిపై ఒకరు పరస్పరం దాడి చేసుకున్నారు.కొందరు యువకులు వెంట తెచ్చుకున్న కత్తులతో దాడికి పాల్పడడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది.దాడిలో గాయపడ్డ ఐదుగురు యువకులకు మెడ పొట్ట వీపు భాగాలలో గాయాలయ్యాయి గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు శతాగ్రతులకు రాహుల్ మణిరాజు, మణికంఠ కిరణ్ బాలాజీలుగా గుర్తించారు.ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట మళ్ళీ రెండు గ్రూపుల మధ్య గొడవ జరగడంతో పోలీసులు చదరగొట్టి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జటాయు కాస్మెటిక్స్ తరపున ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బండి మమత,బండి లక్ష్మణ్,లు



**బెల్లంపల్లి,అక్టోబర్03(సూర్యరేఖ)** దసరా పండుగ సందర్భంగా బెల్లంపల్లి జటాయు కాస్మెటిక్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బండి మమత,బండి లక్ష్మణ్,లు ప్రజలకు, వినియోగదారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మా జటాయు కాస్మెటిక్స్ ఉత్పత్తులు ఆర్గానిక్ నేచురల్ విధానంలో తయారవుతాయని ప్రజలకు ఆరోగ్యానికి అందానికి మేలు చేకూర్చే విధంగా రూపకల్పన చేయబడ్డాయి.

JHATAYU
COSMETICS
Organic & Natural

మంచి నాణ్యతతో, అందరికీ అందుబాటులో ఉండే ధరల్లో ఇవి లభిస్తున్నాయి. తప్పక మా ఉత్పత్తులను వాడి ప్రయోజనం పొందండి అని తెలిపారు.దసరా పండుగతో ప్రతి ఇంటిలో సుఖశాంతులు నిండాలని, సమాజం సర్వతోముఖ అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

# జర్నలిస్టుల దుస్థితికి నిదర్శనం


**కొల్చారం,అక్టోబర్03(సూర్యరేఖ)** మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం చిన్నగంపూర్ గ్రామానికి చెందిన ఓ దినపత్రికలో రిపోర్టర్ గా పనిచేస్తున్న ప్రవీణ్ (ముత్తయ్య) కుటుంబ నేపథ్యం.రెక్కడితేగాని డొక్కాడని పరిస్థితి...కడు పేదరికంలో కాలం వెళ్లబుచ్చుతున్న అతని ఇంట్లోకి 8 గంటలకు పాము చొరబడ్డది. హంగామా సృష్టించింది..ప్రాణాలు అరచేతుల పట్టుకొని ఈ విషయం గ్రామ పంచాయతీ కార్యదర్శికి,ఫోన్ ద్వారా ప్రయత్నించగా ఆయన అందుబాటులో లేకపోయారు.కనీసం చిన్న ఘనపూర్ కారబర్ కు కూడా ఫోన్ చేస్తే సైతం ఇంటికి వచ్చిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో చుట్టుపక్కల ఇండ్ల వారు వచ్చి ఆ



పామును చంపేయడంతో రిపోర్టర్ కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.జిల్లాలో ఎంతో మంది వర్కింగ్ జర్నలిస్టుల దుస్థితి ఇలాగే ఉంది. రాత్రనకా,పగలనకా వార్త సేకరణ చేస్తూ... పనిచేస్తున్న జర్నలిస్టులు తమ కుటుంబాల దుస్థితి ఇలా ఉండి ఈ ప్రమాదాలు జరిగినా ఆదుకునే వారు లేరన్న విమర్శలున్నాయి.

## గాంధీభవన్ లో మాజీ మంత్రి దామోదర్ రెడ్డికి నివాళి అర్పించిన గొట్టె గోపాల కృష్ణయాదవ్

**రాజేంద్రనగర్,అక్టోబర్03(సూర్యరేఖ)** గాంధీభవన్ లో మాజీ మంత్రి దామోదర్ రెడ్డి యువజన కాంగ్రెస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గొట్టె గోపాల కృష్ణయాదవ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దామోదర్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు.సుదీర్ఘ రాజకీయ జీవితం గడిపిన ఆయన క్రమశిక్షణ, అంకితభావం నిబద్ధతతో పార్టీ కోసం పనిచేశారని గుర్తు చేశారు.ఐదు సార్లు ఎమ్మెల్యేగా,మంత్రిగా ప్రజల మనిషిగా గుర్తింపు తెచ్చుకున్నారని వివరించారు.



## తెలంగాణ జాగృతి కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ గా కావూరి వెంకటేష్ నియామకం.



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్03(సూర్యరేఖ)** తెలంగాణ జాగృతి కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ గా కావూరి వెంకటేష్ నియమితులైనారు. తెలంగాణ జాగృతి కార్యవర్గాన్ని ప్రకటించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ గా కావూరి వెంకటేష్ నియమిస్తూ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కావూరి వెంకటేష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసిఆర్ ఆదేశాల మేరకు తోలి,మలి ఉద్యమంలో పాల్గొని తెలంగాణ సాధనలో తనవంతు పాటుపడ్డానని పేర్కొన్నారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత సూచనల మేరకు తెలంగాణ జాగృతిని కార్వాన్ నియోజకవర్గంలో బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు.

## దేశ రక్షణ చేయడంతో పాటు రక్తదానం చేయడం అభినందనీయం...

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..



**కామారెడ్డి,అక్టోబర్03(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రానికి చెందిన బాణాల మహేందర్ రెడ్డి బోర్డర్ సెక్యూరిటీ ఫోర్సులో హెడ్ కానిస్టేబుల్గా 23 సంవత్సరాలు గా విధులను నిర్వహిస్తూ ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ మానవత్వాన్ని చాటుతున్నాడని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ డాక్టర్ బాలు తెలియజేశారు.దేశ రక్షణ కోసం ఒకవైపు విధులను నిర్వహిస్తూ, తోటి వారి ప్రాణాలను కాపాడాలనే మంచి ఉద్దేశంతో ఐదవ సారి రక్తదానం చేసినందుకు బాణాల మహేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.గతంలో ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపాడడం జరిగిందని అన్నారు.దేశం కోసం పనిచేస్తూనే మానవత్వాన్ని చాటుతున్నడం అభినందనీయమని అన్నారు. కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల తరపున అభినందనలు తెలియజేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేసిన వెంకుగారి రాజిరెడ్డి..



**రామాయంపేట,అక్టోబర్03(సూర్యరేఖ)** రామాయంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (ఆర్)గ్రామానికి చెందిన గిద్దె ఎల్లయ్య అనారోగ్య సమస్యలతో మృతి చెందాడు.ఇట్టి విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకుడు వెంకుగారి రాజిరెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి వారిని ఓదార్చి బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందించారు.కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ బాధిత కుటుంబానికి అయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఆ బాధిత కుటుంబానికి ఆర్థికసాయం చేసినందుకు వెంకుగారి రాజిరెడ్డికి కుటుంబ సభ్యులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హనుమొల్ల శ్రీనివాస్ సుధాకర్,గిరివాస్,నవీన్,రాచపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపాలకు విరాళామందించిన తాజా మాజీ ఎంపీటీసీ

**నిజాంపేట,అక్టోబర్03(సూర్యరేఖ)** మండలం చల్మెడ గ్రామంలో ఐదు మండపాలలో ఐదు దుర్గామాతలను ప్రతిష్ఠించడం జరిగింది.ప్రతి దుర్గామాత మండపాలకు రూ.2వేల చొప్పున రూ.10వేలను విరాళంగా తాజా మాజీ ఎంపిటిసి నంద్యాల బాల్ రెడ్డి,మండపాల నిర్వహకులకు అందించారు.ఆ దుర్గా భవాని కృప చల్మెడ గ్రామ ప్రజలపై ఉండాలని కోరు కున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుర్గా భవాని స్వాములు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గమ్మ వారి శోభాయాత్ర







**నిజాంపేట,అక్టోబర్03(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శ్రీదుర్గా మాత ఉత్సవ కమిటీ 21వ వార్షికోత్సవం దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గమ్మ వారు రాజరాజేశ్వరి దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.ఉత్సవ కమిటీ సభ్యులు తొమ్మిది రోజులపాటు విశేష పూజలు అందుకున్న లడ్డు,అలాగే అమ్మవారు ధరించిన చీరలను వేలం పాటలో పాల్గొని భక్తులు లడ్డు,చీరలను దక్కించుకున్నారు.అనంతరం మహిళలు కోలాటం బతుకమ్మ,దాండియా యువకుల ఆటపాటలతో చిందులు వేసి అమ్మవారి శోభాయాత్ర కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టి స్థానిక మల్కా చెరువులో మా దుర్గమ్మ వారిని నిమజ్జన శోభాయాత్ర చేపట్టామన్నారు అమ్మవారి కృప గ్రామ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని అమ్మవారిని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీదుర్గా మాత ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# సిండికేట్‌గా వైన్స్ మాఫియా



**నిజామాబాద్ :** కొత్త వైన్ షాపుల ఏర్పాటుకు సర్కారు పచ్చ జెండా ఊపడంతో మద్యం వ్యాపారులు మద్యం దుకాణాలను దక్కించుకునేందుకు మళ్లీ రెడీ అవుతున్నారు. మద్యం షాపులను దక్కించుకునేందుకు దరఖాస్తుల సమయంలోనే సిండికేట్ గా వైన్స్ మాఫియా ఏకమవుతున్నారు. మద్యం మాఫియా డాన్లు రంగ ప్రవేశం చేసి చక్రం తిప్పుతున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో మద్యం సిండికేట్ వ్యాపారులు తమ ఆర్థిక పరిపుష్టి, పలుకుబడిన ఉపయోగించి లిక్కర్ దందాను పెంపొందించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మేరకు మద్యం మాఫియా వైన్ వ్యాపారులతో కలిసి రహస్యంగా భేరసారాలు కుదుర్చుకునే పనిలో నిమగ్నమయ్యాయి. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల వ్యాప్తంగా కామారెడ్డి, నిజామా బాద్, బోధన్ ఆర్మూర్,ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ ప్రాంతాల్లో నడుస్తున్న వైన్ వ్యాపారాలను బేరీజు వేసుకుంటున్నారు.గడిచిన దినాల్లో ఏ ప్రాంతాల్లో అధికంగా క్రయవిక్రయాలు జరిగాయన్న విషయాన్ని పరిగణంలోకి తీసుకొని ఆయా ప్రాంతాల లో ఉన్న వైన్ షాపులపై మాఫియా దృష్టి పెడుతున్నారు. లిక్కర్ అధికంగా అమ్ముడుపోయే షాపులను చేజిక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయా షాపులు రిజర్వేషన్ ప్రకారంగా ఉంటే బినామీ పేర్లపై కూడా టెండర్ వేసి సాహసం చేసేందుకు సిద్ధ మవుతున్నారు. ఉమ్మడి జిల్లాలో గతంలో2023-2025 సంవత్సరానికి గాను మద్యం వ్యాపారులకు అధిక లాభార్జన జరిగింది. తిరిగి ప్రభుత్వం టెండర్ల కాలం ముగియడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్త వైన్ షాపులకు నోటిఫికేషన్ విడుదల చేసింది.26 సెప్టెంబర్ 2025 నుండి అక్టోబర్ 18వ తేదీ 2025 వరకు దరఖాస్తులు స్వీకరణ ప్రక్రియను చేపడుతున్నారు. తదుపరి అక్టోబర్ 23వ తేదీన డ్రా పద్ధతిలో మద్యం దుకాణాలు కేటాయింపు జరిపేందుకు ఎక్సైస్ శాఖ చర్యలు చేపట్టనున్నారు.కొత్త దుకాణాలకు 2025 డిసెంబర్ 1 నుండి 2027 నవంబర్ 30 వరకు లైసెన్స్ కాల పరిమి తిగా నిర్ధారించారు. అయితే గడిచిన టెండర్లలో టెండర్లు వేసే ప్రతి వ్యక్తి రెండు లక్షల రూపాయలు మాత్రమే చెల్లించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ దఫా ఒక్కొక్కరికి మూడు లక్షల రూపాయలు పెంచుతూ టెండర్ల ప్రక్రియను కొనసాగిస్తున్నారు.

**కొత్తగా మద్యం దుకాణాల టెండర్‌కు మూడు లక్షలు**

కొత్త మద్యం దుకాణాలకు టెండర్లు వేసేందుకు ఉత్సాహాన్ని చూపే వ్యాపారులు ఒక్కో వైన్ షాప్ కోసం టెండర్ ఫీజు రూ.3 లక్షలు చెల్లించే విధంగా నిర్ణయం తీసుకున్నారు. అట్టి డబ్బు తిరిగి చెల్లించే అవకాశం ఉండదు. టెండర్ల ప్రక్రియ అనంతరం 2025 డిసెంబర్ 1 న గౌడ సామాజిక వర్గానికి 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు ఐదు శాతం కింద మద్యం దుకాణాలు కేటాయించే విధంగా ఎక్సైజ్ శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు.ఈ దఫా జరిగే టెండర్లలో పోటీదార్ల సంఖ్య పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. లిక్కర్ దందాల కొనసాగుతున్న వారే కాకుండా, ఇతరులు కూడా వైన్ షాప్ ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. తమ తమ ఏరియాలలో వైన్ షాపులను దక్కించుకునేందుకు ఇతర వ్యాపారాలకు చెందిన వ్యక్తులు కూడా టెండర్లు దాఖలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.లిక్కర్ దందాలో లాభాలు ఎక్కువగా రావడంతో వైన్ వ్యాపారంలో కొనసాగేందుకు ఉత్సాహపడుతున్నారు. ఈ మేరకు వైన్ దందాలో ఉన్నవారితో పోటీపడేందుకు సైతం సిద్ధపడుతున్నారు. 2023-25 సంవత్సరానికి గాను క్రితం జరిగిన టెండర్లలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 3579 మంది వైన్ షాపుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. 2025- 27 కు సంబంధించి జరిగే టెండర్లలో పోటీదారుల సంఖ్య ఇంత పెరిగే అవకాశాలు స్పష్టమవుతున్నాయి. దఫా 5000 వరకు టెండర్లు నమోదు కానున్నట్టు తెలుస్తోంది. నిజామాబాద్ జిల్లాలో 102 వైన్ షాపులు నడుస్తున్నాయి. వీరి ద్వారా మరో వెయ్యికి పైగా షాపులు అనధికారికంగా ( బ్లాక్ షాపులు) కొనసాగుతున్నాయి. ఈసారి లిక్కర్ వ్యాపారులతో కలిసి దందా చేసిన బ్లాక్ షాప్ మద్యం వ్యాపారులు కూడా టెండర్లలో పాల్గొనేందుకు సిద్ధహస్తులవుతున్నారు.

**రిజర్వేషన్ షాపులపై దృష్టి..**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో లిక్కర్ మాఫియా రిజర్వేషన్ షాపులపై కూడా దృష్టి సారించింది. గౌడ్స్, ఎస్ టి, ఎస్ సి వర్గాలకు వచ్చే షాపులను కైవసం చేసుకునేందుకు ఆయా వర్గాలకు చెందిన నిరుపేద వ్యక్తులతో టెండర్లు వేయించే ప్రయత్నం చేస్తున్నారు. వారి పేరిట షాపులను దక్కించుకొని దందాను నడుపుకునే ప్లాన్ వేస్తు న్నారు.వారికి నయానో భయానో అప్పచెప్పి వారి పేరిట వైన్ షాపును పొంది లిక్కర్ దందాల కొనసాగేందుకు అనుకూలమైన వ్యక్తుల కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. గత రెండు రోజులుగా మద్యం సిండికేట్ మాఫియా రహస్య సమావేశాలు జరుగుతున్నట్లు సమాచారం. ప్రధానంగా ఎక్కువగా లిక్కర్ అమ్ముడుపోయే అడ్డాలపైనే దృష్టి పెడుతున్నారు. ఆ షాపులపై ఐదు నుండి 10 వరకు వేసేందుకు సైతం రంగం సిద్ధం చేస్తున్నారు.

**నిరుద్యోగులు సైతనీ..**

మద్యం సిండికేట్ మాఫియా నిరుద్యోగ యువకుల పేర్లతో టెండర్లలో భాగస్వాములను చేసే వాతావరణం కనిపిస్తోంది. వారి పేరిట కూడా షాపులను చేజిక్కించుకొని దందాను పెంపొందించుకునే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు వారిపై కూడా ఒకటికి మించి ఐదు వరకు టెండర్ ఫారాలను వేసేందుకు తగిన పైకాన్ని సిద్ధం చేసుకుంటున్నారు.ఉమ్మడి నిజామాబాద్,కామారెడ్డి జిల్లాలో ఈసారి జరిగే మద్యం టెండర్లలో మద్యం సిండికేట్ మాఫియా డాన్లు తమ ఉనికిని చాటుకొని పెద్ద మొత్తంలో షాపులను దక్కించుకోవడమే కాకుండా అధిక లాభాలను గడించేం దుకు ఉన్న అవకాశాలు అన్నింటిని వాడుకునేలా కసరత్తు చేస్తున్నారు. ఎక్సైజ్ అధికా రులు సైతం లిక్కర్ మాఫియా కు ఎక్కడెక్కడ ఏ షాపులు దక్కించుకుంటే లాభాలు అర్జించవచ్చు అని విషయాలను అందజేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.టెండర్ల ప్రక్రియలో ఎలాంటి మెలుకువలు పాటించా లో కూడా ఎక్సైజ్ అధికారులు తగు సూచనలు ఇస్తున్నట్లు సమాచారం. మరి ఈసారి లిక్కర్ టెండర్లు మాఫియా చేతుల్లోకి వెళ్ళిపోతాయా... కొత్తవారికి దక్కుతాయా.. లే దో. వేచి చూడాల్సిందే..

# పాతకాపుకే కమలం టికెట్

**హైదరాబాద్ :** హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బై పోల్ కోసం అన్ని రాజకీయ పార్టీల కుస్తీ పడుతున్నాయి. కాషాయం పార్టీ సైతం కసరత్తు స్పీడప్ చేసింది. ఇప్పటికే కమిటీలు వేసి కాలనీల్లో బూత్ మీటింగ్స్ నడిపిస్తోంది. మానిటరింగ్ కమిటీతో పార్టీ చీఫ్ రాంచందర్ రావు ప్రత్యేక సమావేశం నిర్వహించి.. ప్రస్తుతం ప్రచార వ్యూహాలు, టికెట్ రేసులో ఉన్నవారి పేర్లపై చర్చించినట్లు తెలుస్తోంది. ఇంతకీ బీజేపీ లేటెస్ట్ జూబ్లీహిల్స్ రూట్ మ్యాప్ ఎంటో తెలుసుకుందాం.గ్రేటర్ హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక కోసం భారతీయ జనతా పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్, గరికపాటి మోహన్ రావు, చింతల రామచంద్రా రెడ్డి, గౌతంరావులతో బై పోల్ కి మానిటరింగ్ కమిటీ వేసింది అధిష్టానం. నియోజకవర్గంలో ఎప్పటికప్పుడు పార్టీ తరుపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బూత్ లెవల్ కమిటీలను ఏర్పాటు చేసుకుని చాపకింద నీరులా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాషాయ దళం క్యాంపెయినింగ్ కొనసాగిస్తోంది. ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలు, ఇక ముందు అనుసరించాల్సిన వ్యూహాలపై మానిటరింగ్ కమిటీతో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రాంచందర్ రావు అత్యవసర భేటి అయ్యారు. బూత్ లెవల్ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలతో పాటు కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలతో మమేకమయ్యేలా కార్యక్రమా?ల చేపట్టాలని సూచించారు.జూబ్లీహిల్స్ ఓటర్ నాడీ తెలుసుకుని అందుకు తగ్గట్లు ప్రణాళికలు రచించుకుంటున్నారు. ముఖ్యంగా బీజేపీ తరపున అభ్యర్థి ఎవరన్నదానిపై పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. టికెట్ కావాలంటూ ఇప్పటి వరకు రాష్ట్ర నాయకత్వానికి వచ్చిన వినతులపైనా చర్చించినట్లు తెలుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన హైదరాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి తనకే మళ్లీ అవకాశం ఉంటుందన్న గట్టి ధీమాతో ఉన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా అన్ని కార్యక్రమాలు నియోజకవర్గంలో ఆయనే చూసుకుంటున్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సపోర్ట్ తనకే ఉంటుందని, టికెట్ పక్కా లంకలకే అన్న ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది.మరోవైపు జూబ్లీహిల్స్ బీజేపీ టికెట్ రేసులో లంకల దీపక్ రెడ్డి తర్వాత బలంగా వినిపిస్తున్న పేర్లు కీర్తి రెడ్డి, ఆకుల విజయ, వీరపనేని పద్మ. ఈ ముగ్గురు మహిళా కోటాలో తమకు అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారు. కీర్తిరెడ్డి గతంలోనూ జూబ్లీహిల్స్ టికెట్ ఆశించారు. కిషన్ రెడ్డి అనుచర వర్గం కావడం, ఆర్థికంగా బలంగా ఉండటం, మహిళా కేటగిరీ ఆమెకి కలిసి వస్తుందని అనుకుంటున్నారు. ఇప్పటికే ఆమె తన మనసులోని మాట రాష్ట్ర నాయకత్వం ముందు పెట్టినట్లు తెలుస్తోంది.టికెట్ ఆశిస్తున్న మరో మహిళా నేత ఆకుల విజయ. రాష్ట్రంలో బీసీ చుట్టే



రాజకీయం నడుస్తున్న వేళ జూబ్లీహిల్స్‌లో బీసీలకు అవకాశం ఇవ్వాలనే అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారు. ఆకుల విజయ బీసీ మహిళ. గతంలో మహిళా మోర్చా అధ్యక్షురాలిగా పనిచేయడం, రాష్ట్ర నేతల్లో కొద్దిమంది మద్దతు ఉండటంతో టికెట్ ఇస్తారన్న ఆశలు పెట్టుకున్నారు. అధికార కాంగ్రెస్ బీసీని బరిలోకి దించాలని చూస్తోందని.. బీజేపీ నుంచి కూడా బీసీనైన తనకు సీటు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. మరో బీజేపీ మహిళా నేత వీరపనేని పద్మ కూడా టికెట్ ఇస్తే పోటీ చేస్తానంటూ రిక్వెస్ట్ పెట్టుకున్నారు. మొత్తంగా ఓ వైపు జూబ్లీహిల్స్ లో గెలుపుకోసం వ్యూహాలు రచిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమలం పార్టీ.. గెలుపు గుర్రంగా ఎవరిని బరిలోకి దించుతుందన్న ఆసక్తి కంటిన్యూ అవుతోంది..!

## దసరా ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్ఎస్ఎస్ ప్రచారక్ గట్టు బాలేశ



**శంకర్ పల్లి,అక్టోబర్ 02(సూర్యరేఖ)** శంకర్ పల్లి మండల పరిధి మోకిలా గ్రామంలో సఫైర్ అపార్ట్మెంట్లో జరిగిన దసరా ఉత్సవాలలో ముఖ్య అతిథిగా ఆర్ఎస్ఎస్ ప్రచారక్ గట్టు బాలేశ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సనాతన ధర్మం గురించి తెలియజేస్తూ అపజయం మీద విజయానికి నాందిగా దసరా ఉత్సవాలను జరుపుకుంటామని తెలిపారు.గత తొమ్మిది రోజులుగా నవరాత్రి ఉత్సవాలను ఎంతో సంతోషంగా హిందూ ఆడపడుచులు అందరూ కలిసిమెలిసి జరుపుకుంటూ ఎంతో ఉత్సాహంగా దసరా ఉత్సవాలు జరుపుకుంటారు. హిందువులకు సనాతన ధర్మంలో దసరా పండగ ఒక గొప్ప పండగగా భావించి దసరా ఉత్సవాలను జరుపుకుంటారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోవింద్,మాణిక్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,సురేష్ రెడ్డి, అంజిరెడ్డి ఉపేందర్ రెడ్డి,సుధాకర్,లక్ష్మి,చేత్రికరెడ్డి, ఖుషి,తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో ఘనంగా దసరా పండుగ..



**రామాయంపేట,అక్టోబర్03 (సూర్యరేఖ)**రామాయంపేట వ్యాప్తంగా దసరా పండుగను పురస్కరించుకొని గురువారం ఆయుధ పూజ దుర్గామాత పూజలు నిర్వహించారు.రామాయంపేట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు దసరా పండుగను చాలా ఉత్సాహంగా జరుపుకున్నారు.అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో గోలిపర్తి గ్రామ శివారులోని మైదానంలో దసరా పండగను పురస్కరించుకొని అక్కడ టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాతరావు ఆధ్వర్యంలో దసరా పండగకి వచ్చే ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు ట్రాక్టర్లతో రోడ్డు పక్కన చదును చేసి మైదానంలో టెంట్లు వేసి అన్ని ఏర్పాట్లు చేశారు.అనంతరం సాయంత్రం పాలపిట్టను చూడటానికి అక్కడ ప్రజలు క్యూలైన్ కట్టి అందరూ పాల పెట్టను చూసి సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం ఒకరి ఒకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకొని జంబి ఆకును పంచుకొని ప్రజలు అలింగనం చేసుకోని దసరా పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత రావు,మాజీ మున్సిపల్ చేర్మెన్ పల్లె జితేందర్ గౌడ్,మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు పట్టణ నాయకులు,మున్సిపాలిటీ ప్రజలు, పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.


## గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు..

**మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్..**



**రామాయంపేట,అక్టోబర్ 03(సూర్యరేఖ)** మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మహాత్మాగాంధీ స్వాతంత్ర్య సమరంలో చూపిన త్యాగస్ఫూర్తి,ఆయన ఆలోచనల్లోని అహింసా సిద్ధాంతాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని జితేందర్ గౌడ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ బాదే చంద్రం,కన్నాపురం కృష్ణాగౌడ్, చింతల రాములు,హైమద్,మద్దెల రమేష్,విద్యాకర్ రాజు,దేవేందర్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

# నేహా శెట్టి పాట ప్లస్సయ్యిందా!



ఎడిటింగ్ లో తీసేసిన ఓజి ఐటెం సాంగ్ ని ఇటీవలే జోడించిన సంగతి తెలిసిందే. నేహా శెట్టి మీద బ్యాంకాక్ లో షూట్ చేసిన ఈ ప్రత్యేక గీతం వల్ల పెద్దగా ప్రయోజనం కనిపించడం లేదు. ప్రీ క్లైమాక్స్ కు ముందు పవన్ కళ్యాణ్ గాయపడితే ఇమ్రాన్ హష్మీ వచ్చే టైంలో దర్శకుడు సుజిత్ దీనికి ప్లేస్ మెంట్ ఇచ్చాడు. అయితే సీరియస్ గా జరుగుతున్న నెరేషన్ లో ఇది అడ్డం వస్తుందని భావించి ఫస్ట్ వెర్షన్ లో తీసేశారు. డీజే టిల్లు భామ ఆడిపాడినా ఎందుకు ఇంపాక్ట్ లేదంటే అందులో పవన్ కళ్యాణ్ డాన్స్ చేయడం లాంటివేవీ లేవు కాబట్టి. తమన్ కూడా మిగిలిన సాంగ్స్ రేంజ్ లో దీన్ని కంపోజ్ చేయలేదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఏతావాతా చెప్పేదేంటంటే నేహా శెట్టి పాట వల్ల కలిగిన ప్రయోజనం పెద్దగా లేదు. అందుకే తను కూడా ఒకచోట తప్ప ఎక్కడా ఓజి గురించి చెప్పడం కానీ, పవన్ కళ్యాణ్ తో స్క్రీన్ పంచుకున్నందుకు ఎగ్ జైట్మెంట్ చూపించడం కానీ ఏమి చేయలేదు. ఒకే ఫ్రేమ్ లో ఇద్దరు లేనప్పుడు తను మాత్రం ఏం చేస్తుంది. ఒక్కటి మాత్రం వాస్తవం. ఫ్లోకు అడ్డం వస్తాయని తీసేసిన పాటల వల్ల అమాంతం కలెక్షన్లు పెరగడం లాంటివి ఉండవు. దేవర, మిరాయ్ ఎంత పెద్ద హిట్టయినా తర్వాత యాడ్ చేసిన సాంగ్స్ వల్ల ఎక్కువ బెనిఫిట్ పొందలేకపోయాయి. ఒరిజినల్ గా లాక్ చేసిన వర్షన్లే బాగున్నాయని ఆడియన్స్ అనుకునేలా చేశాయి. సుహాస్ సీన్ తీసేయడం, అర్జున్ దాస్ ఫ్లాష్ బ్యాక్ అయ్యాక కాస్త ట్రిమ్ చేయడం లాంటివి కూడా కొంచెం మైనస్ అయ్యాయని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. సరే ఏదైతేనేం నేహా శెట్టిది బోనస్ గా ఫీలవ్వడం తప్ప ఎవరైనా చేయగలిగింది ఏమి లేదు. కాకపోతే మొదటిసారి ఓజి చూస్తున్న వాళ్లకు మాత్రం ఇదో స్పీడ్ బ్రేకర్ లా అనిపించడమే సమస్య.

# తట్టుకుని నిలబడుతున్న ఓజి



ఒకపక్క కాంతార చాప్టర్ 1 ఏ లెజెండ్ పాజిటివ్ టాక్ వెల్లువలా సోషల్ మీడియాని ముంచెత్తుతున్నప్పటికీ ఓజి మేనియా దాన్ని తట్టుకుని నిలబడుతోంది. దసరా పండగని క్యాష్ చేసుకునే పనిలో ఉన్న ఓజస్ గంభీర ఇప్పటిదాకా సుమారు రెండు వందల అరవై కోట్ల గ్రాస్ దాటేసి ట్రిపుల్ సెంచరీ వైపు పరుగులు పెడుతున్నాడు. 2025 హయ్యస్ట్ గ్రాసర్ గా ఉన్న సంక్రాంతికి వస్తున్నాంని అఫీషియల్ గా దాటేందుకు పరుగులు పెడుతున్నాడు. బుక్ మై షోలో గంటకు ఇప్పటికీ పది వేలకు పైగా టికెట్లు అమ్ముడుపోవడం చూస్తుంటే పవన్ సునామి బాగానే వెళ్తోందని అర్థమవుతోంది. ముఖ్యంగా నైజాం వసూళ్లు భారీగా ఉన్నాయి.ఏపీలో పది రోజుల పాటు పెంచిన టికెట్ ధరలే కొనసాగించాలని డిస్ట్రిబ్యూటర్లు నిర్ణయించుకోవడంతో దాని ప్రభావం ఆక్యుపెన్సీల మీద పడుతోంది. మెయిన్ సెంటర్స్ లో పవన్ క్రేజ్ పుణ్యమాని చెల్లిపోతోంది కానీ బిసి కేంద్రాల్లో హౌస్ ఫుల్స్ ఆలస్యంగా జరుగుతున్నాయి లేదా మొత్తం సోల్డ్ అవుట్ చేయలేకపోతున్నాయి. ఒకవేళ తెలంగాణ తరహాలో ప్రభుత్వం అనుమతించిన రెగ్యులర్ గరిష్ట ధరలే అమలులో ఉంటే ఓజి రన్ ఇంకా బలంగా ఉండేదని ట్రేడ్ టాక్. అయితే పెట్టుబడి కోణంలో చూసుకుంటే వేగంగా రికవర్ కావాలంటే పండగ టైంలో పెంపులు ఉంచేయక తప్పదు. అందుకే దాన్ని కంటిన్యు చేస్తున్నారు. వచ్చే వారం కూడా చెప్పుకోదగ్గ రిలీజులు లేవు కాబట్టి ఓజి అంత సులభంగా డ్రాప్ అవ్వకపోవచ్చు. ఒకసారైనా చూడొచ్చనే అభిప్రాయం కామన్ ఆడియన్స్ లో రావడంతో ఫుట్ ఫాల్స్ పెరుగుతున్నాయి. అయితే కాంతార చాప్టర్ 1 ప్రభావం లేదని కొట్టి పారేయడానికి లేదు. ఎందుకంటే ఫ్యామిలీ జనాలకు దీని రూపంలో ఇంకో ఛాయస్ దొరికింది.

# స్టార్ క్రికెటర్ సోదరి.. 'బిగ్‌బాస్'లోకి వైల్డ్ కార్డ్ ఎంట్రీ



బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్ హోస్ట్‌గా 'బిగ్‌బాస్ 19' ఆగష్టులో మొదలైంది. హిందీలో కొనసాగుతున్న ఈ షో ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కించుకుంది. అయితే, ఈ షోలోకి భారత క్రికెటర్ అక్క వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇస్తున్నట్లు బాలీవుడ్‌లో వైరల్ అవుతుంది. ఈమేరకు సోషల్‌మీడియాలో పలు పోస్ట్‌లు కనిపిస్తున్నాయి. ఇండియన్ క్రికెటర్ దీపక్ చాహర్ సోదరి మాల్తీ చాహర్ హిందీ బిగ్‌బాస్-19లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. ఆమె మోడల్‌గా తన కెరీర్‌ను ప్రారంభించి బాలీవుడ్ పలు సినిమాల్లో కూడా నటించింది.

సోషల్‌మీడియాలో ఆమె కంటెంట్ క్రియేటర్‌గా కూడా రాణిస్తుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో మాల్తీకి సుమారు పది లక్షలకు పైగా ఫాలోవర్స్ ఉన్నారు. ఆమె 2014లో ఫెమినా మిస్ ఫోటోజెనిక్, మిస్ సుడోకు కిరీటాలను గెలుచుకుంది.

ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాకు చెందిన ఈ బ్యూటీ 2018లో అనిల్ శర్మ దర్శకత్వం వహించిన బాలీవుడ్ చిత్రం జీనియస్ ద్వారా రూబీనా పాత్రను పోషించింది. అరవింద్ పాండే దర్శకత్వం వహించిన రొమాంటిక్ డ్రామా ఇష్క్ పాష్మినా (2022)లో ఒమిషా పాత్రను పోషించి తన నటనా నైపుణ్యాలను మరింతగా ప్రదర్శించింది. అనేక బ్రాండ్లకు ప్రచారకర్తగా కూడా ఆమె పనిచేస్తోంది. ఇన్‌స్టాలో గ్లామరస్ ఫొటోలు, ఫ్యాషన్ పోస్ట్‌లతో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటుంది. 2018లో ఐపీఎల్ మ్యాచ్‌లో మిస్టరీ గర్ల్‌గా ఫేమస్ అయ్యింది. ఆ తరువాత ఆమె దీపక్ చాహర్ సోదరి అని ప్రపంచానికి తెలిసింది.

# స్క్రిప్ట్ వినకుండానే సినిమా ఒప్పుకున్నా..



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్ కాంబోలో రాబోతున్న భారీ బడ్జెట్ మూవీ 'ఉస్తాద్ భగత్‌సింగ్'. ఇందులో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా..రాశి ఖన్నా ఫొటోగ్రాఫర్ పాత్రలో కనిపించనుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతుండగా.. ఇటీవల రాశిఖన్నా పాత్రకు సంబంధించిన షూటింగ్ కూడా పూర్తి అయినట్లు ప్రకటించింది. ఈ సినిమా ఈ ఏడాది చివరలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈనేపథ్యంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రాశిఖన్నా ఆసక్తికర విషయాలు వెల్లడించింది. "ఉస్తాద్ భగత్‌సింగ్ కోసం హరీష్ శంకర్ నాకు కాల్ చేసినప్పుడు నేను కథ వినకుండానే ఒకే చేశాను. పవన్ కళ్యాణ్ నటిస్తున్నారని చెప్పడంతో.. స్క్రిప్ట్ కూడా వద్దు అని చెప్పాను. ఉస్తాద్ భగత్‌సింగ్ కేవలం పవన్ కళ్యాణి గారి కోసమే చేశాను. చాలామందికి ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఆయనతో సినిమా చేయాలనే డ్రీమ్ ఉంటుంది. నాకు కూడా అలాగే ఏండేది. నేను ఈ మూవీ చేయడంతో నా డ్రీమ్ ఫుల్ ఫిల్ అయింది. నేను పవన్ కళ్యాణ్ గారి గురించి చాలా విన్నాను. ఆయన స్వాగ్ అనుకోకుండా ఉంది. నిజంగా పవన్ గారితో పని చేయటం అదృష్టంగా భావిస్తున్నాను. నాకు ఆయనంటే చాలా ఇష్టం.. విపరీతమైన నాలెడ్జ్ కలిగి ఉన్నారు. ఆడియన్స్ అంటూ చాలా ఇష్టం. కొంతమందికి సినిమాలు అంటే పిచ్చి ఉంటుంది.. కానీ పవన్ కళ్యాణి గారికి జనాలు అంటే పిచ్చి" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# రాజు గారి గది 4 కూడా వచ్చేస్తోంది.. అయితే ఈ సారి ఏ కాన్సెప్ట్‌తో అంటే!

తెలుగు ప్రేక్షకుల్ని భయపెట్టిన హారర్ ఫ్రాంచైజీ 'రాజు గారి గది' ఇప్పుడు మళ్లీ మెరుపులు మెరిపించేందుకు సిద్ధమవుతోంది. యాంకర్-డైరెక్టర్ ఓంకార్ ఆరేళ్ల గ్యాప్ తర్వాత ఈ సిరీస్‌లో నాలుగో భాగాన్ని ప్రకటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రం పేరు రాజు గారి గది 4: శ్రీచక్రం. తాజాగా విడుదలైన ఫస్ట్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో కాళికా మాత ఉగ్రరూపంలో దర్శనం ఇవ్వగా, ఎర్రచీరలో ఉన్న ఓ మహిళ దేవీ వైపు నడుచుకుంటూ వెళ్తుండటం హారర్, మిస్టికల్ ఎలిమెంట్స్‌ను సూచిస్తోంది. పోస్టర్‌కు జత చేసిన A Divine Horror Begins ట్యాగ్ లైన్ ఆసక్తి రేపుతుంది. ఈసారి కథా నేపథ్యం పూర్తిగా భక్తి, భయాల మిశ్రమంగా ఉండనుంది. 'కాళికాపురం' అనే ఊరిలోని కాళికా మాత ఆలయం, శ్రీచక్రం మహిమ, భక్తి వల్ల మేల్కొనే అమ్మవారు వంటి అంశాలతో హారర్, థ్రిల్లర్, కామెడీని మిక్స్ చేస్తూ ఓ కొత్త డైవైన్ యూనివర్స్‌ను నిర్మించనున్నట్టు చిత్రబృందం వెల్లడించింది. రాజు గారి గది హిట్ కావడంతో దానికి సీక్వెల్స్ చేస్తూ వస్తున్నారు ఓంకార్. ఇప్పటికే రాజు గారి గది2, రాజు గారి గది3 చిత్రాలు హిట్ కావడంతో రాజు గారి గది4 కు శ్రీకారం చుట్టారు. 'రాజు గారి గది 4: శ్రీచక్రం' సినిమా 2026 దసరా సందర్భంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రారంభ దశలో ఉన్న స్క్రిప్ట్ వర్క్ పూర్తైన తర్వాత షూటింగ్ మొదలవుతుంది. 2015లో వచ్చిన 'రాజు గారి గది' బాక్సాఫీస్ దగ్గర విజయాన్ని నమోదు చేయగా, 2017లో 'రాజు గారి గది 2', 2019లో 'రాజు గారి గది 3' ప్రేక్షకులను అంతగా అలరించకలేకపోయాయి. అందుకే ఓంకార్ గ్యాప్ తీసుకుని మళ్లీ ఈ కొత్త కాన్సెప్ట్‌తో తిరిగి వస్తున్నారు. భక్తి, హారర్, థ్రిల్లర్ మేళవింపుతో 'శ్రీచక్రం' కథ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించనుంది. క్యాస్టింగ్‌కి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,